# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 24, జులై 2023 | 16 పేజీలు




## మిషన్ 80 లక్ష్యం దిశగా అడుగులు



- రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో పెరుగుతున్న ప్రసవాలు
- 71 శాతంకు చేరుకున్న సంస్థాగత ప్రసవాలు
- ఫలిస్తున్న మంత్రి కేటీఆర్ మార్గదర్శనం
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ
- మెడికల్ ఆఫీసర్‌లకు కలెక్టర్ అభినందన

16లో...



## ఆధార్ నవీకరణకు గడువు.. పొడిగింపు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆధార్‌కార్డు నవీకరణ (అప్‌డేషన్)కు గడువును కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. కార్డులు పొంది పదేళ్లు పూర్తయిన వారు, ప్రస్తుతం ఉన్న కార్డులను నవీకరించుకోవాలని ఇప్పటికే యూఐడిఎఐ సూచించింది. ఆధార్ కార్డు నవీకరణకు మొదట జూన్ 14 వరకు గడువు విధించారు. అయితే ప్రజల నుంచి నామమాత్రంగా స్పందన రావడంతో గడువు మరో మూడు నెలల పాటు పొడిగించారు. 2010-18 మధ్య ఆధార్ కార్డులు పొందినవారు సెప్టెంబర్ 14 తేదీ వరకు ఉచితంగా నవీకరించుకోవచ్చని ప్రభుత్వం సూచించింది.



2 లో..

## స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

2 లో..



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో మూడు రోజులుగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్(ఎస్ఎస్‌జీ) 2023కి జిల్లా, మండల అధికారులు సమన్వయంతో పని చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు.

## తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిది



2లో...

- సినీ రంగంలో తెలంగాణ యాస భాషకు పెద్దపీట
- ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళిన ఘనత పాటది
- డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ లోగో ఆవిష్కరణ
- డ్యాన్స్ స్పోర్ట్స్‌కు సంపూర్ణ మద్దతిస్తాం
- డ్యాన్స్ అకాడమీ బిల్డింగ్‌ను నిర్మిస్తాం
- డాన్స్ స్పోర్ట్స్ వర్క్ షాప్ ప్రిపరేషన్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిదని, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళిన ఘనత పాటదని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.













# తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిది

మొదటి పేజీ తురువాయి..





కరీంనగర్ ఆదివారం సీతారాంపూర్ పిఎం కన్వెన్షన్‌లో తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్స్ స్పోర్ట్స్ వర్క్ షాప్ ప్రిపరేషన్ మీటింగ్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరై, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కళాకారులతో కలిసి తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం డ్యాన్స్‌ను కళగా కాకుండా, క్రీడగా గుర్తించిందని, డ్యాన్స్ స్పోర్ట్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సైతం సంపూర్ణ మద్దతునందిస్తుందన్నారు. ఇందుకోసం కరీంనగర్‌లో డ్యాన్స్ అకాడమీ బిల్డింగ్‌ను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. నేను కళాకారున్ని కాకపోయినా కళలను పోషించడం నా నైజామన్నారు. ఇందుకోసం ఇప్పటికే కరీంనగర్ వేదికగా కళోత్సవాలను నిర్వహించమన్నారు. కరీంనగర్ అంటేనే కవులు, కళాకారులు, సాహితీ వేత్తలకు నిలయమని, సినారే, పీవీ నర్సింహారావు పుట్టిన ఢ్డ కరీంనగర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమంలో పాటే ముందుంఇ ఉద్యమాన్ని నడిపించిందన్నారు. ఒకప్పుడు కరీంనగర్ జిల్లా అంటే కల్లోల జిల్లా అని, ఒక్కడికి ఇతర ప్రాంతాల వారు వచ్చేందుకు భయపడేవరాని, కానీ స్వయం పాలనలో కరీంనగర్ వచ్చేందుకు ఆసక్తిని చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే కరీంనగరం బ్రహ్మోత్సవాలు, కళోత్సవాలు, చిత్రోత్సవాలకు వేదికగా మారి, హైదరాబాద్ తర్వాత 2వ నగరంగా అభివృద్ధి చెందిందన్నారు. డ్యాన్స్‌ను స్పోర్ట్స్ కింద అడాప్ట్ చేసిన ఘనత మా ప్రభుత్వానిదని, డ్యాన్స్ స్పోర్ట్స్‌కు సంపూర్ణంగా మద్దతిస్తామన్నారు. కరీంనగర్‌లో డ్యాన్స్ అకాడమీ భవనానికి వారం రోజుల్లో భూమి పూజ నిర్వహించుకుందామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కేబుల్ బ్రిడ్జి ప్రారంభిస్తామన్నారు. ఇవి అందుబాటులోకి వస్తే కరీంనగర్ సినిమా షూటింగ్‌లకు వేదికగా మారనుందన్నారు. కళాకారులు సైతం కేబుల్ బ్రిడ్జీ మీద మీ సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టి, కరీంనగర్ వాసులకు ఆహ్లాదానిన పంచే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. రన్నింగ్, స్విమ్మింగ్ కంటే డ్యాన్స్‌తో మంచి ఎక్సర్ సైజ్ లభిస్తుందని, పిల్లలు విధిగా డ్యాన్స్‌పై కూడా దృష్టిని సారించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు ఇక్కడి యాసను ఆంధ్రా ప్రాంతం వారు కేవలం రైడీయిజానికి, హాస్యానికి వాడుకున్నారని, కానీ ఇప్పుడు తెలంగాణ యాస లేకుండా సినిమా నడిచే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కట్ట రమేష్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సోమరాజు, వంగల శ్రీధర్, ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, లింగంపల్లి నాగరాజు, గసికంటి జనార్దన్‌రెడ్డి, మెతుకు హేమలత పటేల్, కృపానందం తిప్పుర్తి, ప్రభు, శ్రీరామోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలి

మొదటి పేజీ తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో మూడు రోజులుగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ(ఎస్ఎస్‌జీ) 2023కి జిల్లా, మండల అధికారులు సమన్వయంతో పని చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. ఆదివారం రామడుగు మండలంలోని రాంచంద్రపూర్, గోపాలరావుపేట గ్రామాలను యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు వెంకటేష్, కాశీనాథ్‌లతో కలిసి పరిశీలించారు. రాంచంద్రపూర్‌లో అంగన్వాడీ కేంద్రంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన టాయిలెట్ మరమ్మత్తు పనులను పరిశీలించి, వెంటనే అక్కడ అంగన్వాడీ కేంద్రం నడిచేలా సూచించారు. గోపాలరావుపేట గ్రామంలో జీపీ కార్యాలయం, పలు నివాస గృహాలు పరిశీలించారు. మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతలు, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. రామడుగులో నర్సరీ వద్ద డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కల పెంపకం చూసి పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శ్రీలత, డీపీఓ వీర బుచ్చయ్య, ఎంపీడీఓ భాస్కరరావు, యూనిసెఫ్ సమన్వయ కర్త కిషన్‌స్వామి, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధార్ నవీకరణకు గడువు పొడగింపు

మొదటి పేజీ తురువాయి..

ఆధార్‌కార్డును మై-ఆధార్ పోర్టల్, ఎం-ఆధార్ యాప్‌తో ఉచితంగా నవీకరించుకోవచ్చు. ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న శాశ్వత ఆధార్ కేంద్రాల్లోనూ మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఆధార్ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు గతంలో పౌరులు చెప్పిన వ్యక్తిగత వివరాలను మాత్రమే హడావుడిగా నమోదు చేశారు. చాలామంది తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తించారు. ప్రస్తుతం..గతంలో ప్రజలు వెల్లడించిన వివరాల ప్రకారం ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసి నవీకరించుకోవచ్చు. నవీకరణకు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రాన్ని కచ్చితంగా వెంట తీసుకెళ్లి సమర్పించాల్సి ఉంటుంది. అక్షరాస్యులైతే పదోతరగతి మార్కుల మెమో తీసుకెళ్తే సరిపోతుంది. ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, వివాహ పత్రం, తహశీల్దార్ జారీ చేసిన ధ్రువపత్రాలను తీసుకెళ్లి ఆధార్‌కార్డు నవీకరణ పూర్తి చేసుకోవచ్చు.

ఆసక్తి చూపని జనం... ప్రస్తుతం పదేళ్లు దాటిన వారందరూ ఆధార్‌కార్డు సమాచారాన్ని నవీకరించుకోవాల్సి ఉంది. దీంతోపాటు పేరులో అక్షరాలను సరిచేసుకోవడానికి ఫోటో, చిరునామా మార్పు, సెల్ నెంబర్లలో మార్పులు చేసుకోవచ్చు. జిల్లాలోని చాలా గ్రామాల్లో ప్రస్తుతం ఆధార్ నమోదు కేంద్రాలు అందుబాటులో లేవు. నవీకరణ తప్పనిసరిగా మండల కేంద్రాలకు వెళ్లాల్సి ఉండటంతో చాలా మంది ఆసక్తి చూపడం లేదు. గతంలో కొత్తగా ఆధార్ కార్డుల జారీ సమయంలో గ్రామాల వారీగా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ నవీకరణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామాల్లో ఏర్పాటు చేయాలి...** ఆధార్ కార్డుల్లో మార్పుల కోసం మండల కేంద్రానికి పనులు మానుకొని వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. కాబట్టి ఆధార్ కేంద్రాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలి. ఇప్పుడు అన్నింటికీ అనుసంధానం చేయడంతో నంబరును ఆధార్‌కార్డులో పొందుపరుచుకొనున్నారు.

# బహుజన సమాజ్ పార్టీ రుద్రంగి మండల అధ్యక్షునిగా పొసు తిరుపతి నియామకం

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షునిగా పొసు తిరుపతి నియామకమయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో మండల స్థాయి సమీక్ష సమావేశం ఇంచార్జి కటూనకరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి అంకని భాను, జిల్లా ఇంచార్జిలు బట్టు రామచంద్రం, మ్యాకల మునీందర్, జిల్లా అధ్యక్షులు వర్దవెల్లి స్వామిగౌడ్ హాజరయ్యారు. అనంతరం సమావేశంలో పొసు తిరుపతిని మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడుగా నియమించిన జిల్లా నాయకులు, నియోజకవరనగ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్రంలో బిసిలకు 70 సీట్లు కేటాయించిన పార్టీ కేవలం బహుజన సమాజ్ పార్టీ అని ఈ సందర్భంగా బిసిలు బహుజన సమాజ్ పార్టీలో చేరి పార్టీని గుర్తించి రాబోయే ఎనినకల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచారకర్త యారపు రాజబాబు, మాజీ జిల్లా అధ్యక్షులు చాకలి రమేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొబ్బల నరేశ్, నియోకజవర్గం కోశాధికారి దయ్యాల ఉదయ్, చందుర్తి మండల అధ్యక్షులు పసుల రవీందర్, రుద్రంగి మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేష్, మండల కోశాధికారి సుంచు అనిల్, గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్, నాయకులు కట్కూరి రమేశ్, కాదాసు శ్రీనివాస్, లక్ష్మణ్, పొసు లయవర్ధన్, రాగుట్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 30వ వార్డులో 30 లక్షలతో ఖిల్లా ప్రహారీ గోడ నిర్మాణం,రహమత్ పురాలో సిసిరోడ్డు నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసి,30 లక్షలతో 13వ వార్డులో బీఫ్ స్లాటర్ హౌస్‌లో షాపుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ 13వ వార్డు మేహబుబ్ పుర ఈగల్స్ యూత్ సభ్యులు జగిత్యాల డిజీల్ ఆటో యూనియన్ అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి యండి ఇస్మాయిల్,మొసిన్,పిరోజ్,జవిడ్,60 మంది మైనార్టీ యువకులు బిఆర్ఎస్ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో రూ.90 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.పట్టణంలో 14 జోన్లలో 121 సర్వే నెంబర్‌ల మార్పు చేయడం ద్వారా నేడు చట్టబద్ద అనుమతి,గతంలో ఇష్టారీతిన అక్రమ నిర్మాణాలు,బ్యాంక్ రుణం ఇచ్చే అవకాశం కూడా లేదని అన్నారు.మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో నేడు ఉదెన్ షటిల్ కోర్టు పనులకు శంకుస్థాపన,జగిత్యాల ఖిల్లా జగిత్యాల జిల్లా కేంద్రానికి ఒక తలమానికం అని అన్నారు.ఖిల్లాలో పచ్చదనం పరిశుభ్రత నేడు ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందని,రూ.20 లక్షలతో ప్రహారీ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు,పట్టణంలో రూ.10 కోట్లతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల మౌలిక వసతుల అబివృద్ధి చేపట్టామని అన్నారు.జగిత్యాల పట్టణం గతంలో అభివృద్ధికి దూరంగా ఉందని,నేడు జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.స్లాటర్ హౌస్‌లో రూ.30 లక్షలతో దుకాణాల నిర్మాణం వల్ల మాంసాహారం కలుషితం కాకుండా ఉంటుందని అన్నారు.నిరుద్యోగ యువత,వాకర్స్ కోసం ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల లో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామని అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి మాటలతో కాకుండా లెక్కలతో సహా చూపుతామని అన్నారు.గతంలో ఎన్ని నిధులు వచ్చాయి నేడు ఎన్ని లెక్కలతో సహా ప్రజలు ముందు ఉంచుతామని అన్నారు.మైనార్టీ అన్ని వర్గాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని,మైనార్టీ గురుకులాల ఏర్పాటుతో ఒక్కో విద్యార్థిపై లక్ష పైగా ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్య వసతుల కల్పన చేశామని అన్నారు.మైనార్టీల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.1 లక్ష పథకం అమలు చేయనున్నారని అన్నారు.పట్టణంలో అన్ని మజీద్, షాదిఖానా, ఖబరస్టాన్‌ల అభివృద్ధి నిధుల మంజూరు,4500 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వల్ల ఇల్లులేని వారందరికీ పారదర్శకంగా ఇండ్ల పంపిణీ ఉంటుందని అన్నారు.త్వరలోనే మరిన్ని నిధులతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి ఆనంద్‌రావు,ఉప అధ్యక్షులు దుమాల రాజ్‌కుమార్,తాజోద్దిన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇతేమ్మద్ ఉల్ హక్,కో ఆప్షన్ రియాజ్ మామ,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్, రాజాక్, హనీఫ్, కుశ్రు, వార్డు ఇంచార్జీ ఫిరోజ్, జావిద్, మోయిన్, కుతుబ్, ఇమ్రాన్, కలెం, హకానీ, రిజ్వాన్, అహమ్మద్, కమిషనర్ డా.నరేష్, డిఈ రాజేశ్వర్,ఏఓ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# అభిమానంతో వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి

**- వరి నారుతో మంత్రి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుపై ఉన్న అభిమానంతో పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో ఇండ్ల నరేష్ స్వప్న పొలంలో కెటిఆర్‌పై అభిమానాన్ని వ్యక్త పరుస్తూ పాలకుర్తి జడ్పిపిసి కందుల సంధ్యారాణి రైతులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు వినూత్నంగా తెలిపారు. ఇటీవల రైతు బంధు, రైతు బీమా పథకాలతో కాళేశ్వరం లాంటి మహాప్రాజెక్ట్, నిరంతరం ఉచిత కరెంట్‌తో రైతుల కష్టాలను తీర్చిన మంత్రి కెటిఆర్‌కు ఈ విధంగా ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ ఫలితాల వల్లనే రైతులు ఆనందంగా ఉన్నారని తెలియజేస్తూ జడ్పిటిసి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు వరి నాట్లతో హ్యాపీ బర్త్ డే కెటిఆర్ అని అక్షరాలతో వరి నాట్లు నాటి ముందస్తు పుట్టిన రోజు శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ రైతులు ఈ రోజు సుఖ సంతోషాలతో ఉంటున్నారంటే బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ పాలన అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా పాలనలో, ప్రజా సేవలో ముందుకు వెళ్తున్న కెటిఆర్ రైతుల, ప్రజా దీవెనలు అందుకుంటూ ముందుకు వెళ్తున్నాడని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు కెటిఆర్ అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సరోజన, శారద, భాగ్య, శ్యామల, అమీన, విజ్జక్క, రమ, లచ్చమ్మ, సత్తమ్మ, సరోజన, సునీత, హరీష్, ప్రశాంత్, బబ్లూ తదితరులున్నారు.

## మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ఉదయం 11గంటలకు నిర్వహించే మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు రాగుల సతీష్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మండల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మండల ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపికి చెందిన వారు ఆదివారం గులాబీ గూటిలో చేరారు. వీరిలో మాజీ ఎంపిటిసి రాగుల నర్సింగం, ఎండి.అన్నుమియా, గుర్రం సంపత్ గౌడ్, కటికి రెడ్డి మొండయ్య, అబీబెంగుల రాజయ్య, కొరెపు ఓదెలు, మమాంకాళి మొండయ్య, బీమోజు రామాంజనేయులు, కన్నం లచ్చయ్య, శనిగరపు లచ్చయ్యలున్నారు. వీరికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి బండారి రామ్మూర్తి తదితరులున్నారు.

## మణిపూర్ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న**

గోదావరిఖని, ప్రభాతవార్త.




మణిపూర్ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మణిపూర్‌లో ఆదివాసీలపై అత్యాచారాలు, దాడులు, దమాన కాండను, హత్యలను ఖండిస్తూ బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గోదావరిఖని లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసీలకు తగిన భద్రత కల్పించాలని, లేని యెడల ప్రజల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర , ఎం.దుర్గయ్య, కె.మొగిలి, ఐద శ్రావణ్, టి.రాంకీ, ఎం.కొమురయ్య, శ్రీకాంత్, కె.ధర్మేందర్, హరిప్రసాద్, శ్రీనివాస్, తిరుపతి తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**- కట్టలింగంపేటలో విషాదం**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన గుడిపల్లి సతీష్ (35) అనే యువకుడు రక్త కణాలు తగ్గడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. సతీష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఇటీవలే స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. గత వారం రోజుల నుంచి జ్వరం రావడంతో వేములవాడ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. జ్వర తీవ్రత అధికంగా ఉండటంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య వనిత, కుమారుడు జస్వంత్, కూతురు అక్షయ ఉన్నారు. యువకుడి మృతితో కట్ట లింగపేట గ్రామంలో విషాదం నెలకొంది. గతంలో సతీష్ సోదరుడు తిరుపతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇద్దరు కుమారులు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:


జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లికి చెందిన మహమ్మద్ రఫీ (38) అనే వ్యక్తి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.... త్రాగుడుకు బానిసైనందుకు భార్య విడిపోయి వేరుగా ఉంటుంన్నందున ఒంటరితనంతో బాధపడుతు మనస్థాపం చెంది ఆదివారం మధ్యాహ్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ లో గూడ్స్ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మృతుని అన్న మహామూద్ దరఖాస్తు ఇచ్చాడని తెలిపారు. మృతునికి భార్య, ఒక కొడుకు, ఒక కూతురు కలరు. మృతుని అన్న మహామూద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## కట్టమైసమ్మ బోనాల పండుగలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ 33 భాగ్యనగర్‌లోని శ్రీ రాధాకృష్ణ భక్త బృంధం, ముత్యాల వారి వీధిలో ఆదివారం నిర్వహించిన కట్ట మైసమ్మ బోనాల పండుగలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారకు. అమ్మవారి దయలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. బోనంఎత్తి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం,బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ కోట్ల నిధులు వెచ్చించి బోనఆలను అధికార పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మల్ నియోజకవర్గ, పట్టణంలో 600లకు పైగా నూతన ఆలయాలు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. ఆలయాల అభివృద్ధికి మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. రాధాకృష్ణ భక్త బృంధం, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## బస్సు ఢీకొని వృద్ధునికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక స్వప్న కాలనీ బోర్డు క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వృద్ధునికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... పట్టణానికి చెందిన తాటిపల్లి రాజలింగం వృద్ధుడు టివిఎస్ ఛాంప్ మోటార్ సైకిల్‌పై రాజీవ్ రహదారి స్వప్న కాలనీ వద్ద యూ టర్న్ తీసుకొని వెళ్తుండగా కరీంనగర్ నుంచి గోదావరిఖనికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో రాజలింగంకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరిగింది. స్వప్న కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ నాయకులు అమిరిశెట్టి తిరుపతితోపాటు స్థానికులు సహాయక చర్యలు చేపట్టి హుటాహుటిన 108లో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడాకారిని అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ విద్యానగర్‌కి చెందిన తూర్పాటి రవీంధర్‌రావు కూతురు టి.సంజన,తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ నిర్వహించిన తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ చూపించి,పాండిచ్చేరిలో వచ్చేనెల ఆగస్టు నుండి జరిగే 48వ సబ్ జూనియర్ నేషనల్ లెవెల్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్‌కి అర్హత సాధించగా సంజనను అభినందించి,శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మేదర సంఘం అధ్యక్షునిగా చింత గంగారాం

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల మహేంద్ర (మేదరకుల) ఎన్నికలు ఆదివారం జగిత్యాల పట్టణం హనుమాన్ వాడ సంఘ భవనంలో నిర్వహిం చుకోవడం జరిగింది. ఇందులో అధ్యక్ష పదవికి చింత గంగా రాం,పిల్లి కిషన్ బరిల నిలవగా చింత గంగారాం తన సమీప ప్రత్యర్థి పిల్లి కిషన్‌పై 39 ఓట్ల మెజార్టీతో విజయం సాదించారు.మొత్తం ఓట్లు 299 కాగా 258 పోలైయ్యాయి.3 రద్దు కావడంతో చింత గంగా రాంకి 147 ఓట్లు,పిల్లి కిషన్‌కు 108 ఓట్లు వచ్చాయి.దీనితో ఎన్నికల అధికారులు విజేతగా గంగారాంను ప్రకటించడం జరిగిం ది.ఈ సందర్భంగా విజేతలను మాజీ అధ్యక్షులు చింతల గంగాధర్ శాలువా, పూల మాలతో సన్మానించుకోవడం

జరిగింది.ఈ ఎన్నికల్లో ప్రధాన అధికారిగా వేములు ^ర్సిం గం,మామిడిపెల్లి శ్రీనివాస్,చిలువేరు సురేష్,కనికరం లక్ష్మణ్‌లు వ్యవహరిం చగా ఎన్నికల పర్య వేక్షకులుగా గైని లచ్చన్న వ్యవహరించారు.

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT SIDDIPET**
**I. A. NO. 456 OF 2023**
**IN**
**I. A. NO. 344 OF 2023**
**IN**
**O. S. NO. 186 OF 2021**

**Between:-**
**Maduri Prameela & another ...Plaintiffs.**
**AND**
**Miryala Kamalakar Reddy...Defendant**
**To**

Miryala Kamalakar Reddy Son of Raghava Reddy, Age 51 Years, Occ.Business, Resident of H.No.2-109-1635, Chaitanyapuri, Karimnagar Town and District.

Take notice that the plaintiffs have filed the above Suit for Cancellation of Registered Sale Deed bearing D. No. 1484 of 2020 and the same is posted to 27-07-2023 for your appearance. Hence you are here by directed to appear before the Hon'ble Court on 27-07- 2023 by 10-30 A.M. either in person or through Advocate. Failing which the matter will be decided as per law.

**(BY ORDER OF THE COURT)**
**P. CHANDRA REDDY, K. SAI NARAYANA, ADVOCATES**

# బిఆర్ఎస్ పాలనపై విరక్తి చెందిన ప్రజలు

**- బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష**

ఓదెల, ప్రభాత వార్త: బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష అన్నారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాతురి రాజేశం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సిఎం అభ్యర్థి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఎస్పి పార్టీలో చేరారు. సాతురి రాజేశంకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ... టిఆర్ఎస్ ఆవిర్భవించినప్పటి నుండి పార్టీలో క్రియాశీలకంగా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ తో కలిసి పనిచేశారని, టిఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని, కేసీఆర్ కుటుంబం టిఆర్ఎస్ నాయకులు మాత్రమే రాష్ట్రంలో బాగుపడ్డారని దాసరి మనోహర్ రెడ్డి తీరు నచ్చకనే ప్రత్యామ్నాయ పార్టీని బిఎస్పి ని ఎంచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జనరల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, కోశాధికారి గడ్డం శేషాద్రి, నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, ఓదెల మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల వార్త

## బీజేపీలో పలువురి చేరిక

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుపరిపాలనకు ఆకర్షితులై శక్తి కేంద్రం ఇంచార్జీ ఇట్యాల నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 32వ వార్డుకు చెందిన సుమారు మంది బీజేపీలో చేరగా, వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి బీజేపీ పక్షాన నిలుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు గండ్ర వెంకటేష్, మందుల విజయ్, నవతరం యూత్ అధ్యక్షుడు శనిగారపు రాకేష్, వినయ్, సాయి, గండ్ర శేఖర్, లక్ష్మణ్, బాబా యూత్ సభ్యులు, మహిళలు చేరారు. ఈ కార్యక్రమంలో కోరుట్లనియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, జిల్లా స్పోక్స్ పర్సన్ ఇందూరి తిరుపతివాసు, బీజేపీ నాయకులు పీసరి నర్సయ్య, మాసం ప్రసాద్, బండారి వెంకటి, పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, నాయకులు రమేష్, మహేష్, వెంకటేష్, శ్రీనివాస్, రాజమురళి, రాజేందర్, ధనుంజయ్, సాగర్, మహేష్, సాయిచంద్, నవీన్, సంతోష్, అక్మల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాకు స్థలం కేటాయించాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో ఈద్గా కొరకు 3ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జమాతే అహ్లేహదీస్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 3వేల మంది ముస్లీంలు నమాజ్ చేసుకోవడం కొరకు కోరుట్లకు వస్తుంటారని, ఈద్గా సరిగా లేకపోవడంతో స్థానిక మసీద్‌లో నమాజ్ చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మెహబూబ్ అలీ, యూసుఫ్, జావిద్, జాబ్రి, రబ్, హుస్సేన్, హస్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పెద్దపులుల వేశాధారణలు

కోరుట్ల, ప్రభాతవార్త



మొహర్రం వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఆనంద్‌నగర్ ప్రాంతానికి చెందిన యువత పెద్దపులుల వేశాలు వేశారు. ఈసందర్భంగా పీరీల స్థలానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు పలువురి ఇండల్లోకి వెళ్లి నృత్యాలు చేశారు. పెద్ద సంఖ్యలో పెద్దపులుల వేశాలు వేయడంలో పిల్లలు, పెద్దలు తేడాల లేకుండా తిలకించారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన విప్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, ఘన్ముకుల, గంగారం, చల్లూరు, కోర్కల్, మామిడాలపల్లి, హిమ్మత్ నగర్, వీణవంక గ్రామాల్లో వివిధ రోగాలతో అనారోగ్య బారినపడి చికిత్స పొందిన వారు గత కొన్ని నెలల క్రితం ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకోగా ఇటీవల మంజూరు కాగా ఆదివారం పై గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు అందజేశారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు ఉన్నారు.

## బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలకు హాజరైన విప్ కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ శరత్ రెడ్డి మాతృమూర్తి వియోగం చెందడంతో తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వేములవాడ రోడ్‌లో 24, 25వ వార్డుల్లో నిర్మించే కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఆయా వార్డుల్లో నిర్మించే కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కమిషనర్ అయాజ్‌లతో పాటూ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్‌లలో మౌళిక వసతులు కల్పించాలి

ఖానాపూర్, ప్రభాతవార్త : ఖానాపూర్ పట్టణంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లలో కూడా అవకత వకలు ఉన్నాయని లక్కీడ్రాలో వచ్చిన పేర్లు ఇప్పుడు ఇచ్చిన లిస్టులో కనబడలేదని అలాగే ఆగమేఘాల మీద నిరుపేదలను ఆగం చేస్తూ మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా ఇండ్లు అప్పగించారు. కనీసం ఒక టోకెన్ పత్రాలు ఇస్తే గందరగోళం లేకుండా ఉండేదని కనీసం మౌళిక సదుపాయాలైన విద్యుత్, త్రాగునీరు లాంటి సదుపాయాలు కల్పించకుండా ఇండ్లను కేటాయించడం సరికాదని వెంటనే మరమ్మత్తులు చేసి తగిన సదుపాయాలు కల్పించాలని స్థానిక మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజూరా సత్యం, నాయకులు నాయిని సంతోష్, షబ్బీర్ పాషాలు కోరారు.

## కాడం రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామానికి చెందిన కాడం రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించ చగా వారి కుటుంబాన్ని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్ పరామ ర్శించి రాజేందర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దామోదర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పట్టణంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా బుగ్గారం మాజీ ఎమ్మెల్యే శికారి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ జంగంపల్లి విజయ రాజరెడ్డి, సీపీఐ, సీపీఎం నేతలను, వృద్ధుల సంక్షేమ సంఘ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజులంతో పాటూ పలువురు నాయకులున్నారు.

# జగిత్యాల వార్త

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ తల్లిదండ్రుల(పేరెంట్స్ డే) దినోత్సవం నిర్వహించారు.ఆదివారం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు పట్టు వస్త్రాలతో,పూలమాలలు,కానుకలతో సన్మానించి ఆశీస్సులు పొందారు.ఆదర్శ తల్లిదండ్రులు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ దంపతులను,నాయి బ్రాహ్మణ జాతీయ ఉపాధ్యాక్షుడు మానాల కిషన్,మైనార్టీ నేత ఎండి యాకూబ్ దంపతులను సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ తల్లిదండ్రుల దినోత్సవంను ప్రతి ఏటా జులై నాలుగవ ఆదివారం జరుపుకోవడం ముఖ్యమన్నారు.తమ బిడ్డలను కనిపెంచి వారి ఉన్నత భవిష్యత్ కోసం ఎన్నెన్నో త్యాగాలు చేసిన పలువురు తల్లిదండ్రులు నేడు నిరాదరణకు, వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.వేధింపులకు గురవుతున్న వయోధికులైన తల్లిదండ్రులు తమ సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదుచేస్తే ఆ కొడుకులకు,కూతుర్లకు, కోడళ్లకు,వారసులకు నోటీసులు జారీ చేసి విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా రని,ఆర్డీవోలు ఇచ్చిన తీర్పులు పాటించకపోతే 3 మాసాల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్షకు గురవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సీనియర్ సిటిజన్స్ ఉపాధ్యాక్షులు ఎండి యాకూబ్,పిసి హన్మంతరెడ్డి,కోశాధికారి వి.ప్రకాష్‌రావు,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజు,కార్యదర్శి మానాల కిషన్, నాయకులు వెంకట్‌రెడ్డి,సయ్యద్ యూసుఫ్,ఎక్బాల్,కొండాపూర్ యాకూబ్, పి.అశోక్‌రావు, పబ్బా శివానందం,రాజ్‌మోహన్, బండారి విజయ్,సింగం భాస్కర్,శ్రీమంజరి, కరుణ,జిల్లా, డివిజన్,మండలాల సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్, టిబిసి జెఎసి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని చెప్యాల గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్ష,కార్యవర్గం మండల అధ్యక్షులు మార్గం చిరంజీవి సమక్షంలో ఆదివారం జరిగింది.గౌరవ అధ్యక్షులు వడ్లకొండ బుచ్చిరాములు,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా గోనె మధుసూధన్,ఉపాధ్యాక్షులు అడిగొప్పుల శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ తిరుపతి,కోశాధికారిగా అడిగొప్పుల తులసిరాంలను ఎన్నుకున్నారు.ముఖ్య అతిథులుగా కొడిమ్యాల మండల అధ్యక్షులు గాజుల లక్ష్మణ్,ఉపాద్యాక్షులు వడ్లకొండ బుచ్చిరాములు,మండల యువజన అధ్యక్షులు మార్గం చిరంజీవి,కొడిమ్యాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న దేవేంధర్,కోశాధికారి గాలిపెల్లి రాజు,ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన గూడూరి రాఘవేంద్ర,కనపర్తి గంగాధర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను,జగిత్యాల పట్టణ 30వ వార్డుకి చెందిన ప్రసాద్(సీనియర్ అసిస్టెంట్) తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.పరామర్శించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రీడల అభివృద్ధి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో రూ.36 లక్షలతో ఉడెన్ ఫ్లోరింగ్ షటిల్ కోర్టు ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్,జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్‌రావు,పట్టణ పార్టీ ఉపాధ్యాక్షులు ఒల్లెం మల్లేషం,వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతమ్‌రెడ్డి,బాలే శంకర్,డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్,కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుండి ఆగస్టు 19 వరకు వివిధ దశల్లో ఉపాద్యాయ విద్యారంగ సమస్యలపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జాగరణ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి ఆదివారం స్థానిక పురాతన పాఠశాలలో తపస్ నాయకులు మాట్లాడుతూ ఈనెల 25న అన్ని మండల కేంద్రాల్లోని తహాశీల్దార్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు 31వ తేదినా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల ఆగస్టు 5వ తేదినా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు ఆగస్టు 19న హైదరబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి తపస్ కృషి చేస్తుందని జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సంఘం జాగరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాధ్యక్షులు అయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఒడ్నాల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు రాజేంద్రప్రసాద్,జిల్లా బాధ్యులు ప్రదీప్‌కుమార్, రమేష్,గడ్డం మైపాల్‌రెడ్డి,ఆకుతోట జీవన్‌రెడ్డి,



జంగిలి గంగాధర్,మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్‌రావు,రఘునందన్,రజనీకాంత్,రాజేంధర్,శ్రీనివాసమూర్తి,జొన్నల పూర్ణ చందర్, నర్సయ్య,చిక్కుల రమేష్, గంగయ్య, రాజేంధర్ రావు, మలహాలరావు,లీలన్ కుమార్,మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పిఎస్ యువసేన మాజీ జిల్లా అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించి మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం,ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టభద్దత సాధించుకునే ఆశయ సాధనలో అంతిమ యుద్దానికి మాదిగ సమాజం సిద్దం కావాలని,30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పోరాటానికి మద్దతు పలికిన బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడాలని,ప్రతిపక్ష కాంగ్రెస్,రాజకీయ పక్షాలు ఆ దిశగా పార్లమెంట్లో ఒత్తిడి పెంచాలని లేకపోతే ఆగస్టు రెండో వారంలో ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో మాదిగల విశ్వరూపం చూపిస్తామని ఎమ్మార్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి సతీష్,ఎంపిటిసి చిత్తారి స్వప్నశ్రీనివాస్,నలువాల రాజయ్య,ఈదుల గంగారాం,బొమ్మన వంశీ,నాలువల కళ్యాణ్,రాకేష్,సంజీవ్,ప్రశాంత్,ఈదుల రాజు,అభి,అరవింద్,విగ్నేష్,సిద్దు,జలేంధర్,నీలం తిరుపతి,బొమ్మన రాజు,ఎమ్మార్పిఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులను కలిసిన మాదిగ సంఘ నూతన కార్యవర్గం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేట గ్రామంలో శనివారం మాదిగ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా స్థానిక సర్పంచ్ దవుల నీల-లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ధర్మపురిలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి నూతన కార్యవర్గాన్ని అభినందించి,ఆ సంఘ అధ్యక్షున్ని గాజుల బనేశ్‌ను శాలువాతో సత్కరించారు.కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దవుల నీల-లక్ష్మణ్,కుల సంఘ సభ్యులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల బనేష్,అరెల్లి రవి,గాజుల రాకేష్,నాయకులు లచ్చయ్య,సన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్, జూలై 23, ప్రభాతవార్త ః



కోనరావుపేట మండలం కొండపూర్ గ్రామంలో మృతి చెందిన కనకట్ల భూమయ్య కుటుంబానిక భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు అక్కెనపల్లి బాస్కర్ అండగా నిలిచారు. ఆదివారం మృతుని కుటుంబానికి రైస్ బ్యాగులు అందించారు. అలాగే ఏనుగుల శేఖర్‌రావు, న్యాయవాది దకం విజయ్ కుమార్, లింగం శ్లోక, రిస్వితలు ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహరించిన వారికి బాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.



# మెటుపల్లి వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన గాండ్ల లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మృతుడి ఇంటికి ఆదివారం వెళ్ళి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొమొరెడ్డి లింగారెడ్డి, అల్లూరి సుకుమార్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అల్లూరి రమేష్‌రెడ్డి, నల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన సంకె రాజయ్య(75) ఆనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను ఆదివారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, ఎంపిటిసి గుగ్లావత్ భూమి రాజేంధర్, వార్డు సభ్యులు, మ్యాకల మహేష్, భూపతిపూర్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి గంధమాల నాగభూషణం పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి గంధమాల నాగభూషణం, ఎమ్మార్పీఎస్ కో ఆర్డీనేటర్ బలవంతుల సురేష్‌మాదిగలు మహాసభ కరపత్రంను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన మృతులకు కొవ్వొత్తులతో కాంగ్రెస్ నివాళులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మణిపూర్ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మశాంతికై పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ మేరకు కొమొరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దారుణ ఘటన యావత్ దేశం తలదించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

కడెం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కడెం మండలం లోని పాండ్వాపూర్ బ్రిడ్జి వద్ద వదర తాకిడికి మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం అయిందని నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి అన్నారు. వాటిని తక్షణమే పనులు చేపట్టి అధికారులు చర్యలు తీసుకుని తాగు నీటిని ప్రజలకు అందించాలని అన్నారు.

# అధికారం అండతో భూ కబ్జాలకు పాల్పడుతున్న టిఆర్ఎస్ నాయకులు

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఎలిగేడు,ప్రభాతవార్త :

అధికారాన్ని అడ్డం పెట్టుకని టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు భూకబ్జాలు ఇసుక అక్రమ రవాణా బినామీ పేర్లతో వైన్ షాపులు కాంట్రాక్టర్ల నుండి కమిషన్ తీసుకుంటున్న టిఆర్ఎస్ నాయకులను రాబోయే ఎన్నికల్లో బహుజనులు ఏకమై ఓడించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం బహుజన రాజ్యాధికారి యాత్రలో భాగంగా కాట్నపల్లి, శివపల్లి గ్రామాల్లో బహుజన్ సమాజ్‌పార్టీ జెండాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి రాములపల్లిలోని ప్రభుత్వ భూమిని ఆక్ర మించి మెడికల్ కాలేజీ కట్టడాన్ని అడ్డుకున్న స్థానిక సర్పంచిని బెదిరిస్తున్నాడని ఆరోపించారు.



నియోజకవర్గంలో ఒక నియంతగా పాలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని బహుజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ కార్యదర్శి దాసరి హనుమయ్య నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉషాలతో పాటు బహుజన్ సమాజ్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోట్లలో నిధులు అభివృద్ధి సంక్షేమ పథకాల రూపంలో అందుతున్నాయి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సారంగాపూర్,ప్రభాతవార్త :





ప్రతి గ్రామానికి కోట్లలో నిధులు అభివృద్ధి సంక్షేమ పథకాలు రూపంలో అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల,కోనాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయ ఆవరణలో సారంగాపూర్ మండలానికి చెందిన 24 మంది లబ్దిదారులకు సిఎం సహయనిధి ద్వారా మంజూరైన 7 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధి పనులకు మంజూరు చేసిన 5 లక్షల ప్రొసిడెంగ్ కాపీని ఆలయ కమిటీకి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ధర్మాలను కాపాడడంలో దేశంలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు వరుసలో ఉన్నారని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించడం జరిగిందని అత్యధికంగా ఆలయాలకు నిధులు ఇచ్చే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు.గత 45 ఏళ్లలో రానన్ని నిధులు నేడు ప్రతి గ్రామానికి కోట్లలో నిదులు అబివృద్ధి సంక్షేమ పథకాలు రూపంలో అందుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని నేడు ఆంధ్రలో ధాన్యం కొరత ఉందని అన్నారు.ఒక కోటి 15 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్రంలో నిల్వ ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ధాన్యం ఎగుమతులు నిషేదం కారణంగా ధాన్యం నిలువలు రాష్ట్రంలో పేరుకపోయాయని అన్నారు.కేంద్రరైతు వ్యతిరేక నిర్ణయాలు వల్లరైతులకు ఆపార నష్టం అని అన్నారు.135 కోట్లతో రోళ్లవాగు ఆధునీకరణ చేపట్టామని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.1 కోటీ 40 లక్షలతో అరుగుండాల ప్రాజెక్టు పున:నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.రంగపేట గ్రామంలో తుమ్ పెట్టడం వల్ల నేడు పెంబట్లలో చెరువు మత్తడి పారుతుందని అన్నారు.హిందూ ధర్మం ప్రకారం సర్వేజనా సుఖినోభవంతు అనేనానుడితో ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని మన మతాన్ని మనం ప్రేమిస్తూనే ఇతర మతాలను గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మండలపార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేంధర్‌రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,రైతుబంధు సమితి మండల కన్వీనర్ కోల శ్రీనివాస్,వైస్ ఎంపిపి సొల్లు సురేంధర్,కౌన్సిలర్‌లు బొడ్ల జగదీష్,కప్పల శ్రీకాంత్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్,యూత్ అధ్యక్షులు మదన్,మరియాల రాజన్న,వావిలాల శేఖర్,పాత రమేష్,యాసాని మల్లికార్జున్,గంప శ్రీనివాస్,గుండ రాజేంధర్,గుండ సురేష్,యముసాని సంతోష్, అర్వపెల్లి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం తన జీవితం అంకితం చేసిన ఆదర్శమూర్తి బి.ఎస్.రావు

### ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్

మందమర్రి, ప్రభాతవార్త



శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత బి.ఎస్ రావు శ్రద్ధాంజలి కార్యక్రమం మంచిర్యాలలోని మంచిర్యాల గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది. బి.ఎస్ రావు మరణం శ్రీ చైతన్య విద్యా సంస్థలకు తీరని లోటని ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ తెలిపారు. బి.ఎస్ రావు చిత్ర పటానికి ఎజీఎం కనకరాజుతో కలిసి ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో అనేక మందికి చికిత్స చేసి ప్రాణ దాతగా నిలిచి తర్వాత శ్రీ చైతన్య విద్యా సంస్థలు స్థాపించి అనేక మంది విద్యార్థులకు గొప్ప విద్యను అందించి గొప్ప విద్యాదాతగా ఉపా ధ్యా యులకు మాత్రమే కాక సంస్థలో అనేక మందిక ఉపాధి కల్పించి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నతి వ్యక్తి అని ప్రిన్సిపాల్ ఆయన సేవలను కొనియాడారు. బి.ఎస్ రావు భౌతికంగా లేకపోవడం బాధాకరం అని ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్ కుమార్, సి.బ్యాచ్ ఇంచార్జి రమేష్ బాబు, ప్రైమరీ ఇంచార్జ్ సునీత ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. వీరితో ఆపటు పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఎజీఎం కనకరాజు, ఆర్ఐ కె.రాజు ఎజెడ్ఎసి కోటేశ్వర్ రావు, పలు సంస్థల ప్రిన్సిపాలు నివాళులు అర్పించారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తాం

### - మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ శివారులో గల నాగనాయిపేట్, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ఉన్న నీటి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భగా మౌళిక వసతుల సదుపాయాలు, సమస్యల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుని మంత్రి సహాయ, సహకారాలతో పరిష్కరిస్తామని హామీనిచ్చారు. తక్షణమే స్పందించి డబుల్‌బెడ్‌రూమ్ బ్లాక్‌ల వారికి మంచినీటి బోరు వేయించి, కొలాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఆ ప్రాంత ప్రజలందరూ కలిసి ఒక కమిటీని ఏర్పాటుచేసుకుని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న కమిటి దృష్టికి తీసుకువచ్చి తమకు తెలియజేస్తే మంత్రి సహాయ సహకారాలతో పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయనవెంట జాఫర్, కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

## బుద్ధిష్టి వివాహంలో పాల్గొన్న బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్పి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబిస్తూ హింధూ మతంలో ఉన్న మూఢనమ్మకాలపై సమరం చేసి విసిగి చెంది 1956 లో నాగపూర్‌లో బౌద్ధ మతాన్ని స్వీకరించిన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువేళ్లేందుకు కృషి చేస్తున్న ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కంపల్లి లక్ష్మణ్ బాబు అనితల కుమారులు సృజన్ స్రవంతి స్ఫూర్తి గౌతమ్ సంగీతల వివాహాన్ని కాన్సీరామ్ కళ్యాణ మండపంలో నాగభూషణ బంతోజి ఆధ్వర్యంలో బోధినాథ్ ఉపాసకులు వీరి వివాహాన్ని బౌద్ధమత సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. ఈ వివాహానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లక్ష్మీబాయి,రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ దంపతులు హాజరై వీరిని ఆశీర్వదించారు. ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు తో పాటు బహుమలు సమాజ్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోలేటి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర, ఐటి పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కి, బంగారు తెలంగాణ నిర్మాణ రథమెక్కి దేశం హర్షించే నేతగా, రాష్ట్రం మెచ్చిన నాయకునిగా జన నీరాజనాలు అందుకొని, తండ్రికి తగిన తనయునిగా, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షులు, ఐటి, పురపాలక, పరిశ్రమల వాఖ మంత్రిగా రాణించి, తెలంగాణ యువతకు ఐకాన్‌గా, పార్టీ నేతలకు మార్గదర్శకులుగా, తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డగా పుట్టిన రోజు జరుపుకుంటున్న కెటిఆర్‌కు ఆయన జన మ్రదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి నాయతక్వం వహించే ధ్రువతారగా తారక రాముడు ఎదగాలని దామోదర్ ఆకాంక్షించారు. కెటిఆర్‌కు దీర్ఘాయుష్, ఆనందకరమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే

### ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అల్లూరి దివాకర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**





హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు జడ్జిలులతో హైకోర్టు అడ్వకేట్ మెట్‌పల్లి మండలం వేంపేట్‌కు చెందిన అల్లూరి దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



మణిపూర్‌లో మే 4న చోటుచేసుకున్న దారుణంపై యావత్ దేశం స్పందిస్తోంది. గిరిజన తెగకు చెందిన మహిళలను వివస్త్రలుగా మార్చి వీధుల్లో ఊరేగించడంపై ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్య మండిపడ్డారు. పార్లమెంట్ కూడా రెండు రోజులుగా దద్దరిల్లుతోంది. చరిత్రలో ఎప్పుడు ఎలాంటి కలహాలు జరిగినా సరే అందులో బడుగు బలహీన వర్గాలు మహిళలచే అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను నిస్సహాయ స్థితిలోకి నెట్టి దారుణాలకు తెగబడుతున్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో అమాయక గిరిజన తెగకు సంబంధించిన మహిళలను వివస్త్రలుగా మార్చి వేల మంది ముందు నిలబెడితే దాదాపు 70 రోజుల తర్వాత కానీ బయటకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణం మన మూలాలను కదిలిస్తోందని, రాజ్యాంగపరంగా తమకున్న విశేష అధికారులను ఉపయోగించి మణిపూర్‌లో పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలంటూ నైతికత లేని మెజార్టీ మనోభావాలు మన నాగరికతను నాశనం చేసేలా ఉన్నాయని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు.

## కీర్తి సురేష్ చదువుకు ఆర్థిక సహాయం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కీర్తి శరణ్య పేద కుటుంబంలో పుట్టిన పట్టుదలతో చదివి నిట్లో 979 ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ చదవాలన్న లక్ష్యానికి పేదరికం అడ్డు రావడంతో మేమున్నామంటూ ముందుకు వచ్చి నా నేస్తం ట్రస్ట్ ద్వారా 2516 రూపాయలను ఆర్థిక సహాయం చేసిన చదువును ప్రోత్సహించి నాకు ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ సభ్యులకు కీర్తి శరణ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ల సత్యనారాయణ,తానుపర్తి సుధాకర్‌రావు,కట్ల సంపత్,రంగు రాములుగౌడ్,వీరస్వామిగౌడ్,ప్రకాశం పాల్గొన్నారు.

## 18వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు తమ సమస్యలు పరిష్కరించాలని 18 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా కావడంలేదని ఆదివారం పారిశుధ్య కార్మికులు ఉరి తాళ్ళు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగురాల లచ్చయ్య,దేవయ్య,శ్రీనివాస్, సత్యనారాయణ, వంగ భాస్కర్,రవి,నరసయ్య,చిరంజీవి తో పాటు జిపి కార్మికులు పాల్గొన్నారు.




## మణిపూర్‌లో దాడులపై నిరసన

**సిరిసిల్ల టౌన్, జూలై 23, ప్రభాతవార్త ః**



మణిపూర్ రాష్ట్రంలో జరిగిన దాడులను నిరసిస్తూ సిరిసిల్లలో ఆందోళన నిర్వహించారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దాడులకు నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాగుల రాములు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో చర్చిలపై దాడులు నిర్వహిస్తున్నారని దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్కడ ఉన్న వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మనోహర్ చంద్రం, నాంపల్లి బర్ల జాన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్

**సిరిసిల్ల బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త ః**




సిరిసిల్ల పట్టణ సిఐగా ఉపేందర్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో సిఐగా ఉపేందర్ బాధ్యతలను చేపట్టారు. సిరిసిల్ల రూరల్ సిఐగా గత కొంత కాలంగా సేవలందించిన ఉపేందర్ ఇటీవలనే పట్టణ సిఐగా బదిలి అయ్యారు. పట్టణ సిఐగా పని చేస్తున్న అనిల్ కుమార్ ఎస్‌బి సిఐగా బదిలి అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఎలాంటి సమస్యలున్న నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. శాంతి భద్రతల విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## సుభాష్‌నగర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సిరిసిల్ల బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త ః**



ఓనమాలు చదివిన బడిలో బాల్యాన్ని తడిమి చూసుకున్నారు ఆ పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు. 2001-2022లో ప్రాథమికోన్నత విద్యాబాసాన్ని పూర్తి చేసుకున్న సిరిసిల్ల పట్టణంలోని యూపిఎస్ సుభాష్‌నగర్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట కలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంత కలుసుకుని నాటి తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుతం తాము ఏం చేస్తున్నారో ఒకరికొకరు తెలుపుకున్నారు. ప్రాథమిక దశలోనే తమకు బలమైన పునాదులు వేసి ఉన్నత విద్యను అందుకునేలా చేసిన పాఠశాలను, ఉపాధ్యాయులు బింగి రాజశేఖర్, బూర సుభాష్, గాలిపెల్లి కృష్ణహరి, మచ్చ ఆనంద్, జ్యోతిరాణి, సువర్ణలతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంపై అత్యాధునిక పద్ధతులు

**రామడుగు ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినిపల్లి వినోద్‌కుమార్ శాసనమండలి డిప్యూటి చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజు మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లను కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు హైద్రాబాద్‌లోని మంత్రుల కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్‌కుమార్ మట్లాడుతూ మత్స్యకారులకు చేపల పెంపకంలో చేపలు పట్టే విధానంలో అత్యాధునిక పరికరాలను నూతన పద్ధతులను ప్రవేశపెడుతున్నామని వాటిని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా సమస్యలను వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించి అభ్యున్నతి కొరకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ తో మాట్లాడి మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షులు పెసరు కుమారస్వామి, గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మహాసభ జిల్లా కార్యదర్శి కునచ్చుల మహేందర్, జిల్లా నాయకులు మాల కనకయ్య, జిల్లా కార్యదర్శి భూమ సంపత్, చొప్పదండి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల



రాజశేఖర్, శ్రీనివాస్‌నగర్, ఎంపిటిసి ఎరవేణి రామాంజనేయులు, చిగురుమామిడి మండల యువత అద్యక్షులు నీర్ల సతీష్, ముంజంపల్లి మాజీ ఎంపిటిసి బలంకి మల్లేశం, మానకొండూర్ మండల నాయకులు బోయిన వెంకటేష్, గంగాధర మండల నాయకులు మామిడి అశోక్, గుండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జి3 జిఎం



**రామగిరి-ప్రభాతవార్త:** మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబును తన నివాసంలో ఆదివారం రోజున ఆర్జి3 జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సన్మానించారు. ఈ సంధర్భంగా నూతనంగా ఆర్జి3 జిఎంగా వచ్చినటువంటి సుధాకర్ రావు కు శ్రీదర్ బాబు శుభాకాంక్షలు తెలిపి సింగరేణి ప్రభావిత గ్రామాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

# రాజకీయంలో వాటాకై ఐకమత్యంతో యాదవ యుద్ధభేరీ మోగిద్దాం

**- యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్**

**- రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న యాదవ విద్యావంతులు, పార్టీల ముఖ్య నాయకులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని చిత్ర రెసిడెన్సిలో జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథులు పోచబోయిన శ్రీహరి యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్‌లు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ యాదవులకు అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులకు, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే, 7 ఎమ్మెల్సీ, 5 ఎంపీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జన గణనలో కుల గణన వెంటనే చేపట్టాలని తెలిపారు. యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర బడ్జెట్‌లో యాదవులకు 18 శాతం నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈడబు ల్యుఎస్ రిజర్వేషన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. యాదవులు, యాదవ ఉపకులాలకు ఎస్.ఎన్.టి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఆగస్టు 13న హైదరాబాదులో లక్షమందితో జరిగే యాదవ యుద్ధ భేరీకి సిరిసిల్ల నుండి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో 2 వేల మందికి మించకుండా తరలిరావాలని సూచించారు. యాదవ విద్యావంతుల లక్ష్యం ఒక్కటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి యాదవులకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, యాదవులను సంఘటితం చేస్తూ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు కృషిచేయడమే అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో యాదవులు ఐక్యంగా ఉండి నియోజకవర్గంలో పోటీలో చేసే యాదవులను గెలిపించుకోవాలని తీర్మానం చేశారు. యాదవులు నిర్ణయాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా రాజకీయాలు చేయాలని అన్నారు. ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే యాదవ యుద్ధ భేరీని భారీ ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. జాతికోసం పనిచేసే నాయకులను వదులుకోమని వెల్లడించారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యావంతులు, పెద్దలు జాతి ఐక్యత, అభివృద్ధి కోసం ఏ నిర్ణయం తీసుకున్నా సిరిసిల్ల జిల్లా నుండి ముందుంటామని యాదవ సంఘం నాయకులకు భాస్కర్ హామీ ఇచ్చారు. అందరం కలిసికట్టుగా ఉండి మన హక్కులను సాధించుకుందామని విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో జిల్లా యాదవ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, అందుకు సహకరిస్తున్న యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జేగాని మల్లేశం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, యాదవ సంఘం యువజన రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు బొబ్బల మల్లేష్, గోధ యాదగిరి, జడల శ్రీనివాస్, మందాటి తిరుపతి, మోతె మహేష్, తొట్ల రాములు, ఎం.శ్రీనివాస్ యాదవ్, మందాటి రాజలింగం, దేవయ్య, తంగళపల్లి మండల అధ్యక్షుడు గోగు మల్లేశం, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్, మధు యాదవ్, మండే శ్రీనివాస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారి ఔదార్యం.. వాల్మీకి ఆవాసానికి చేయూత

**- రూ.50 వేలు పాకెట్ మనీ అందజేత**




**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** అమ్మ,నాన్నలు తమకు ఇచ్చే పాకెట్ మనీని సొంత అవసరాల కోసం ఖర్చు చేసుకొని ఆనందం పొందే పిల్లలున్న ఈ రోజుల్లో 8వ తరగతి చదువుతున్న చిన్నారి తోటివారికి సహాయపడడంలోనే ఆనందం ఉందనే గొప్ప ఆలోచన చేసింది. తనకు ఇంట్లో రోజు ఇచ్చే పాకెట్ మనీని ఖర్చు చేయకుండా పొదుపు చేసి రూ.50 వేలు వాల్మీకి ఆవాసానికి విరాళంగా ఇచ్చి తన ఉదారతను చాటుకుంది. జగిత్యాల పట్టణానికి చెందిన గుండు రామకృష్ణ మండలంలోని పొరండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తుండగా ప్రణవి జ్యూడిషరీ డిపార్మెంట్లో ఉద్యోగి. వారి కూతురు సాయి శ్రీహిత 8వ తరగతి చదువుతుంది. తన పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ,నిరుపేద విద్యార్థులు చదువుకునే వాల్మీకి ఆవాసానికి చేయూత అందించాలని సంకల్పించారు. ఆదివారం తన పుట్టిన రోజును ఆవాసం పిల్లల మధ్య సంతోషంగా జరుపుకున్న చిన్నారి ఆవాస నూతన భవన నిర్మాణానికి రూ.50 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. సాయి శ్రీహిత తన జన్మదినాన్ని పురస్కరించుకొని పొదుపు చేసిన ప్యాకెట్ మనీని ఆవాసానికి అందించడం పట్ల పలువురు ఆ చిన్నారి సేవ తత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆవాస సహాకోశాధికారి ఎలగందుల కైలాసం, ఆవాస సభ్యులు ఎన్నమనేని అశోక్‌రావు, చిత్తారి మధుకర్, ఆవాస ప్రముఖ్, సుద్దాల మల్లేషం పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో 30 కెవి సోలార్ సిస్టమ్‌ను ప్రారంభించి అనంతరం చదువుతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముందు చూపుతో తెలంగాణలో 24 గంటల కరెంటు, 1 కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్రంలో నిల్వ ఉందని అన్నారు. జగిత్యాలలో 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని, దేశంలో సోలార్ ద్వారా 5 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో అవుతుందని అన్నారు. రాష్ట్రంలో 24 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతులు తెలుగు ఆంగ్ల మాధ్యమంలో ఒకే పాఠ్యపుస్తకంలో ముద్రణతో ఆంగ్ల మాధ్యమంలో విద్యాభోధన, కేటి టు పిజి ఉచిత విద్య దిశగా తెలంగాణ అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు





ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, రాష్ట్రంలో 1 లక్ష 50 వేల మంది విద్యార్థులు జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అభ్యసన చేస్తున్నారని, 5 లక్షల 95వేల మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో విద్య బోధన జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల కోసం ఫీజు రియింబర్స్మెంట్‌తో ఇప్పటి వరకు 18 వేల కోట్ల నిధులు వెచ్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థులు కెసిఆర్ కుటుంబం, వారందరూ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొంది మంచి విద్యను కొనసాగిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 9 జూనియర్ కళాశాలలు, 1 ఎస్సీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధనం వస్తుంది, పోతుంది. విద్య ఎప్పటికీ ఉంటుందని అన్నారు. స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వేణు, కోశాధికారి దామోధర్‌రావు, మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు దామోదర్‌రావు, బిఆర్ఎస్ పట్టణ పార్టీ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శులు ఆనంద్‌రావు, శరత్‌రావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార అహంకార అండతో భూ కబ్జాలు

**- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** అధికార అహంకార అండతో ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో భూ కబ్జాలు, ఇసుక అక్రమ రవాణా, కాంట్రాక్టుల్లో కమీషన్లకు పాల్పడుతున్నాడని, బిఆర్ఎస్ నేతలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడ్ మండలం శివపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే నియోజక వర్గంలో అరాచకాలు కొనసాగుతున్న, రాముని పల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి, ట్రినిటి మెడికల్ కాలేజీ కట్టడాన్ని అడ్డుకున్నందుకు స్థానిక సర్పంచ్‌ను ఎమ్మెల్యే బెదిరిస్తున్నాడని అన్నారు. మంత్రి కెటిఆర్ అండతో మానేరులో బిఆర్ఎస్ నేతలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారం అడ్డం పెట్టుకని నియోజక వర్గంలో వేలాది ఎకరాల అసైండ్ భూములను ఆక్రమించారని అన్నారు. రాష్ట్రంలో వేల కోట్ల కాంట్రాక్టులన్ని ఆధిపత్య వర్గాలకే దక్కుతున్నాయని అన్నారు. మణిపూర్ మహిళలపై దాడులు జరుగుతున్న ప్రధాని మౌనం వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. యాత్రలో బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, నియోజక వర్గ ఇన్‌చార్జి దాసరి ఉష, నాయకులు గొట్టె రాజు, తోట వెంకటేష్ పటేల్, బొంకూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లో పొన్నంకు పార్టీ పదవి

**- హామీ ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ పోరాట యోధుడు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌కి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించి పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాలని కోరుతూ ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, డిసిసి కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్‌రావుతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల 700 మంది పార్టీ శ్రేణులతో కలిసి గాంధీభవన్ తరలి వెళ్లి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రేకి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్‌ని కాంగ్రెస్ పార్టీ మరవలేదని, మరొక 48 గంటల్లో కార్యకర్తలు, ఆయన మద్దతుదారులు ఊహించిన దానికంటే పెద్ద పదవి ఆయనకు కేటాయించడం జరుగుతుందని, ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అన్యాయం జరగదని, ఈ విషయంలో కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పొన్నం ప్రభాకర్‌కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లా నుండి గాంధీభవన్‌కు తరలిన వారిలో జిల్లా కాంగ్రెస్ బీసీసీ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సంగీతం శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.తాజ్, కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్‌కుమార్, రామిడి రాజిరెడ్డి, రహమత్ హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాహుల్, డీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొర్వి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యపై సినిమా నిర్మిస్తాం

**- చిత్ర డైరెక్టర్ మహాలంక సేనాపతి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపైన రాష్ట్రంలో ఉన్న కుల సంఘాల నాయకత్వంలో ప్రముఖ డైరెక్టర్ అయిన మహాలంక సేనాపతి డైరెక్షన్‌లో ఈ సినిమా రూపకల్పన జరుగుతుందని సేనాపతి అన్నారు. ఈ చిత్ర నిర్మాణ పర్యవేక్షణ కోసం అన్ని కుల సంఘాల నాయకులను కలుపుకుని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం కరీంనగర్ భవనంలోని ఉజ్వల పార్క్ సమీపంలో నాయీబ్రాహ్మణ విద్యార్థి హాస్టల్ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి దొడ్డి కొమురయ్య సొసైటీ, దొడ్డి కొముర్య మూవీ నిర్మాణ డైరెక్టర్ మహాలకం సేనాపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అది మల్లేషం, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మీస బీరయ్య, కర్రె పావని, కొయ్యడ సృఝన్‌కుమార్, సింగిరాల వెంకటస్వామి, మేకల చంద్రశేఖర్ యాదవ్, తొంటి రమణయ్య, ఈరాళ్ళ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీ చైర్మన్‌గా సుతారి లచ్చన్న, జిల్లా కమిటీ సభ్యులుగా గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, కర్రె పావని, కొండ రవీందర్, నర్సింగోజు శ్రీనివాస్, చిగుర్ల శ్రీనివాస్, సందవేణి గింతాజాలి, ఆది మల్లేషం పటేల్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సిఎం కేసీఆర్ ది రైతు సంక్షేమ ప్రభుత్వం

**- ప్రభుత్వ పథకాలను చర్చించండి - విప్ పాడి కౌశిక్ రెడ్డి**



**వీణవంక, ప్రభాత వార్త:** దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని రైతు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలుస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమని, కొనసాగుతున్న పతకాలపై రైతులు చర్చ జరపాలని మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండలం రెడ్డిపల్లి రైతు వేదికలో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ క్లస్టర్ పరిధిలోని గ్రామాలైన ఘన్ముకుల, బొంతుపల్లి, కిష్టంపేట, మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 24 గంటల విద్యుత్ తో పాటు రైతులకు పంట పెట్టుబడి సహాయం, రైతు భీమా, రుణమాఫీ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రతి పక్షాల వ్యాఖ్యలను తిప్పికొట్టాలని, ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాల పై ప్రజలతో చర్చించాలని రాబోయే ఎన్నికల్లో మూడోసారి కేసీఆర్ రే సిఎం అవుతాడని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచులు పోతుల నర్సయ్య, బండారి ముత్తయ్య, లక్ష్మి మహేందర్ రెడ్డి, సునీత మల్లారెడ్డి, ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, విండో డైరెక్టర్‌లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లతో ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామ కోఆప్షన్ మెంబర్ పేరు శిలాఫలకంపై ఎలా వేస్తారు ?

**- గ్రామ అభివృద్ధి కోసం ప్రకటించిన లక్ష రూపాయాలు ఏవి ?**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామపంచాయితీ కొఆప్షన్ మెంబర్‌గా నాలుగు సంవత్సరాల క్రితం ఎన్నికైన గ్రామానికి చెందిన గోలి ప్రకాష్‌రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం ప్రకటించిన లక్ష రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, నాటి నుండి నేటి వరకు ఏ ఒక్కరోజు కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనని వ్యక్తిని నూతన గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణ భూమి పూజ శిలాఫలకంపై అతని పేరు ఎలా వేస్తారని గ్రామ మాజీ ఉపసర్పంచ్, మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాంకాలి కొమురయ్య ఆరోపిస్తున్నారు. కోఆప్షన్ మెంబర్‌గా గ్రామానికి సేవలు అందించని సదరు కోఆప్షన్ మెంబర్ పేరును గ్రామసభలో అప్పటికే తొలగించినట్లు తీర్మాణం చేసిన రికార్డులు ఉన్నప్పటికి శిలాఫలకంపై అతడి పేరు ఏవిధంగా వేస్తారో మండల ఉన్నత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తెలపాలని మాంకాలి కొమురయ్య కోరుతున్నారు.

# కరీంనగర్ వార్త

# బిఆర్ఎస్‌లోకి వలసల జోరు

**- మూడోసారి అధికారంలోకి బీఆర్ఎస్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు తమ కార్యకర్తలతో కలిఇ మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ మంత్రి మీ సేవా కార్యాలయంలో కరీంనగర్ రూరల్‌లోని గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గంగుల కమలాకర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల వరకు ప్రజలంతా ఒక్కటై మళ్లీ బీఆర్ఎస్‌కు ఏకపక్ష తీర్పు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, సుంకిశాల సంపత్‌రావు, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల తీరు పట్ల మండిపడ్డ ఎమ్మెల్యే దాసరి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎలిగేడు, ర్యాకల్‌దేవ్‌పల్లి, రాములపల్లి, నారాయణపల్లి, లాలపల్లి గ్రామాల రైతులతో కలిసి రైతు వేదికలో రైతన్న సమావేశానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులతో తీర్మానం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను ఆరిగోస పెట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెసోళ్లతో జాగ్రత్తగా ఉండాలి. సకల సౌలతులు జేస్తున్న బిఆర్ఎస్‌ను సిఎం కేసిఆర్ ని ఆశీర్వదించండి. 24 గంటల కరెంటు పై కుట్రలు చేస్తున్న కాంగ్రెసోళ్లను ఊర్లకు వస్తే నిలదీసీ తరమికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి రైతుల కంట కన్నీరు కారింది. తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక అన్నదాతల గుండెలు ఆగిపోయామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని అన్నారు. 9 ఏళ్లలోనే నాలుగున్నర లక్షల కోట్లను ఖర్చుచేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. మూడు పంటల తెలంగాణ కావాలని బిఆర్ఎస్ సంకల్పం తీసుకుంటే మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ రైతు ద్రోహ విధానాన్ని ప్రకటించిందని మండిపడ్డారు. మూడు పంటల బిఆర్ఎస్ కావాలా, మూడు గంటల కాంగ్రెస్ కావాలా, తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి, ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, జడ్పీ వైస్ చైర్‌పర్సంన్ మండిగ రేణుక రాజనర్సు, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ సుధాకర్ రావు, పిఎసిఎస్ చైర్మెన్ విజయభాస్కర్‌రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు ప్రవీణ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సమ్మయ్య, న్యాతరి పోచాలు, బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, రైతు సమితి కో ఆర్డినేటర్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమావేశాల్లో బిఆర్ఎస్ నాయకులను నిలదీయండి

**మల్యాల, ప్రభాత వార్త:**

రైతు వేదికల్లో నిర్వహించే సమావేశాల్లో రాష్ట్ర మంత్రులను, ఎమ్మెల్యేలను, బిఆర్ఎస్ నాయకులను రైతులు ఎక్కడికక్కడ నిలదీయాలని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు నేరేళ్ళ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గత తొమ్మిదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో సిఎం కేసీఆర్ రైతులకిచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని కేవలం రైతు బంధు, రైతు భీమా పేరుతో గత ప్రభుత్వాలు ఇచ్చిన రాయితీలు అన్ని ఎత్తివేశారని దీనితో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ రెండవ సారి అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని ఇంతవరకు చేయలేదని, దీనివల్ల 36 లక్షల మంది రైతులు బ్యాంకులకు డిఫాల్టర్లుగా మారారని, వారికి బ్యాంకులో అప్పు పుట్టక అధిక వడ్డీకి వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు తీసుకుని అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు నష్టపోయి చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కౌలు రైతులను రైతు బంధు పథకంలో చేర్చుకోవడంవల్ల నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగానికి అవసరమైన 26 లక్షల టన్నుల రసాయన ఎరువులు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన సిఎం హామీని నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా గత సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లో అతివృష్టికి, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పదివేల పంట నష్టపరిహారం ప్రకటించి ఇంత వరకు చిల్లిగవ్వకూడా ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.

# 50లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్తయ్య**




పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్రంలో 50లక్షల జనాభా కలిగి ఉన్న ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా ఉన్న ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీకి మాత్రమే పరిమితం చేయడం పట్ల ఆగ్రహించారు. తొమ్మిది డిసిసిబి చైర్మన్‌లలో 32 జిల్లా పరిషత్ చైర్మన్‌లలో ఒక్క ముదిరాజ్‌ను కూడా నియమించకపోవడం ఇం దుకు నిదర్శనమని అ న్నారు. ఇప్పటి వరకు ప్రకటించిన 50 నామినేటెడ్ పోస్టులలో కేవలం ఒక్కరికి మాత్రమే చైర్మన్ పోస్టు దక్కడం ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ జనాభాకు సమానంగా ఉన్న ఎస్సీలకు 18 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపిటిసి సీట్లు రిజర్వ్ కాబడ్డాయని, తమ కంటే తక్కువ సంఖ్యలో ఉన్న గిరిజనులకు తొమ్మిది అసెంబ్లీ, రెండు ఎంపి సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని అన్నారు. ఉమ్మడి జిల్లాల నుంచి జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు, అత్యధిక జనాభా ఉన్న మహబూబ్‌నగర్, మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ముదిరాజ్‌లకు కేటాయిస్తే ఖచ్చితంగా ముదిరాజులు కూడా తమ సమస్యలను చెప్పుకోవడానికిరాజ్యాధికారంలో భాగస్వామ్యులవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. సమావేశంలో ముత్యాల రాజయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కుంభం సంతోష్, జిల్లా యువత అధ్యక్షులు గరిగంటి నర్సింహ రాజు, జిల్లా అధ్యక్షులు వేల్పుల రామానుజం, జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల విభాగం నియోజక వర్గ అధ్యక్షులు తదితరులున్నారు.

# గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్స్‌గా పని చేస్తున్నారని, వీరు త్రీ మెన్ కమిటీ ద్వారా నియమించబడ్డారని, వీరంతా నిబంధనల ప్రకారం పీజీలో మెరిట్ ఉండి, ఇంటర్వ్యూను ఎదుర్కొని, డెమో ఇచ్చి సెలెక్ట్ అయిన వారని, గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న లక్షలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారని, కానీ నేటికి వీరికి ఉద్యోగ భద్రత లేదని, గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలే ప్రభుత్వం జీవో 1145 విడుదల చేసి అందరిని కంటిన్యూ లేదా రెన్యువల్ చేయాలని ఉత్తర్వులు అచ్చిందని, అయినా కళాశాల విద్యా కమీషనర్ ఏక పక్షంగా అందరినీ తొలగించడం కేవలం పీజీలో మెటిర్ ప్రకారం తిరిగి గెస్ట్ లెక్చరర్ల నియామకాలను భర్తీ చేస్తామని ప్రకటించడం సరైంది కాదని, ఇది ఇప్పటికే పని చేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్‌లకు తీవ్రమైన అన్యాయం చేయడమేనని అన్నారు. కేవలం పిజి మెరిట్‌తో నియామకాలు చేపడితే పిల్లలకు ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుందో నవీన్ మిట్టల్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఇటీవల గెస్ట్ లెక్చరర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వారి వేతనాన్ని పెంచుతామని సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారని, దీన్ని అమలు చేయాలని, జీవో 1145 ప్రకారం గెస్ట్ లెక్చరర్స్ అందరినీ కొనసాగించాలని, గెస్ట్ లెక్చరర్ల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్న నవీన్ మిట్టల్‌ను వెంటనే పదవీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# .ఓదెల మల్లన్న సన్నిధీలో 25న హుండీ లెక్కింపు

**-దేవుని ఫోటోలు, వంట పాత్రలకు టెండర్**

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో తేది 25.07.2023 మంగళ వారం ఉదయం 9 గంటలకు హుండీ లెక్కింపు జరుగుతుందని హుండీ లెక్కింపు జరుగు తుందని హుండీ కార్యాక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొనాలని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు. అలాగే దేవాలయంలో దేవుని ఫోటోలు, వంట పాత్రలు అమ్ముకొను హక్కు కొరుకు టెండర్ బహిరంగ వేళం 25 జూలై మంగళవారం ఉదయం 9 గంటలకు షరతులతో కూడిన బహిరంగ వేలం ఉంటుందని కాల పరిమితి 26 జూలై 2023 నుండి ఉగాది 2024 వరకు ఉంటుందని ధరవత్తు సొమ్ము 10000 టెండర్ ధరఖాస్తు ఫామ్ కు 500 రూపాయలు, ఆసక్తికర భక్తులు టెండర్ లో పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు.

# .ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత లక్ష్మిరాజం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగుల మల్యాల లక్ష్మిరాజం మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించ ˇవచ్చునికుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. స్పందించిన భార్య విజయ లక్ష్మి కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేయడానికి ముందుకు రాగా టెక్నిషియన్ వాసన్ కిరణ్ ద్వారా సేకరించిన నేత్రాలను, హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. దు:ఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు వచ్చి తండ్రి నేత్రాలను దానం చేసిన కూతుర్లు, అల్లుండ్లు రమ లక్ష్మినారాయణ, భాగ్య నరసింహ చారి, లత కరుణాకర్‌లను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, సంతోష్, రామగుండం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

# పల్లెల్లో పెద్ద పులుల సందడి

మల్యాల, ప్రభాత వార్త:



పల్లెల్లో పీర్ల పండుగ మొదలైంది. అత్యంత భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకల సందర్భంగా పీరీలను నెలకొల్పి, పీరీల వద్ద తమ మొక్కులను చెల్లించుకోవడం ఆనావాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా పల్లెల్లో ఈ వేడుకలు జరగడం అందులో ప్రధానంగా పెద్దపులుల వేషదారాణలో భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడం జరుగుతుంది. మల్యాల మండలంలో పీరీల పండగ పురస్కరించుకుని వందలాది మంది యువకులు, చిన్నారులు సైతం పెద్దపులి వేషాధరణలు ఆకట్టుకుంటారు. పీర్ల వద్ద మొక్కుకుని పులి వేషాలతో సాయంత్రం వరకు గడిపి విరమిస్తారు. అంతేకాకుండా అనేక మంది మొహర్రం సందర్భంగా తమ ముడుపులను చెల్లించుకుని పీర్లను ప్రార్థిస్తారు. మొహ్రరం పండుగ రోజు వందలాది మంది పెద్దపులి వేషాలతో వివిధ ఇతర వేషాధారణలతో భక్తులు పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. పీర్ల పండుగ లో భాగంగా పెద్దపులి వేషాధరణ అత్యంత ఆకర్షణీయంగా కనబడుతోంది. పెద్ద పులుల సందడిని తిలకించేందుకు యువత, చిన్నారులు పోటీపడి పెద్ద పులులతో సందడి చేయడం, మొహ్రరం పండుగ రోజు పీరీలను ఊరిలో ఊరేగింపుగా తిప్పి భక్తుల సందర్శన చిన్నారులకు పెద్దలకు దర్శనం కల్పించడం జరుగుతుంది.

# చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపిన గ్రామ పంచాయతీ కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసిగా ఏర్పడి చేస్తున్న సమ్మె ఆదివారానికి 18 రోజులకు చేరుకుంది. కనీస వేతనం రూ 19500 చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రూ. 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని, తదితర డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుందని ఆదివారం సమ్మె సన్నిధీలో భాగంగా ఆదివారం ప్రభుత్వ వైఖరికి నిరసనగా చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్ రావు, సంతోష్, తిరుపతి, మధుకర్, సంజీవ్, సమ్మయ్య, సంపత్, సదయ్య, ఉమా మానస వనిత, హాలీమా లతో పాటు జిపి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం బలవంతపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1993 - 94 విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద ఏర్పాటు చేసుకున్న వేదికపై కలుసుకున్నారు. ఏడవ తరగతి లో చదివి ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసానికి ఇతర ప్రాంతాలకు విడిపోయిన అనంతరం తొలిసారిగా పూర్వ విద్యార్థులంతా ఒకేచోట కలిసి సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఒకరికొకరు పరిచయాలతో పాటు తమ స్నేహ బంధాన్ని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారంతా వన భోజనాలు నిర్వహించుకుని సందడి చేశారు.

హుజూరాబాద్ వార్త

# గాంధీ భవన్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎనలేని కృషి చేసిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌కు పిసిసి కమిటీ, ఎన్నికల ప్రచార కమిటీలో సముచిత స్థానం కల్పించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటరీ నుంచి ఆదివారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ భవన్‌కు తరలివెళ్లారు. ఇందులో చందుర్తి మండలం నుంచి వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఆది శ్రీనివాస్ నేతృత్వంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మాణిక్ రావు ఠాక్రే, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. పొన్నం ప్రభాకర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పించి, పదవీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు పులి సత్యం గౌడ్, మ్యాకల పర్శ రాములు, దూది శ్రీనివాస్, ఇందూరి మధు, బానాల రవీందర్ రెడ్డి, దాసు, రవి, దారం చంద్రం, బొజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, ముస్కు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల జడ్పి చైర్ పర్సన్ సరితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదకరంగా గోతులు ...పట్టించుకోని అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.

అన్ని గ్రామ పంచాయతీలకు ఇంటర్ నెట్‌ను అనుసంధానం చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం టీ ఫైబర్ నెట్వర్క్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి, మ ర్రిగడ్డ, చందుర్తి వరకు ఫైబర్ కేబుల్ నెట్వర్క్ పనులను చేపట్టారు. నెట్వర్క్ కేబుల్ కోసం తవ్విన గోతులను పూడ్చకపోవడంతో ప్రధాన రహదారులపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ గ్రామాల మధ్య గోతులను అలాగే వదిలి పెట్టడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి పూట వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదకరంగా మారిన గోతులను పూడ్చి వేయాలని, ఆయా గ్రామాల ప్రజలు, అధికారులను కోరుతున్నారు. ఈ విషయమైన టి ఫైబర్ డిఈ శేఖర్‌ను వివరణ కోరగా, చందుర్తి



మండలంలో టి ఫైబర్ పనులు పూర్తయ్యాయని, ఎయిర్టెల్‌కు సంబంధించిన వారు పనులు చేపడుతున్నారని తెలిపారు.

# గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, శుభ్రత పాటించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రభుత్వం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆయన సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పేషంట్లకు బెడ్లు ఇరుకుగా, అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయన అన్నారు. అదేవిధంగా శానిటరీ సెక్షన్‌లో వర్కర్లను పెంచి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, తాగునీటి వద్ద శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో ఫ్యాన్లు ఎప్పటికప్పుడు సర్వీస్ చేయిస్తూ ఉండాలని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో సపరేట్ గదులు కూడా నిర్మించాలని, ఆసుపత్రిలో అంబులెన్సులు లేనందున నిరుపేద పేషంట్లు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి వేలాది రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వారు చనిపోతే వారిని ఉచితంగా ఆసుపత్రి నుంచి అంబులెన్స్‌లో ఇంటికి పంపించాలని డిమాండ్ చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కంది చంద్రయ్య, ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, సుందిళ్ల స్వామి, పగిలి రాజు, గుడిసెల రాజలింగం, దేశమనేని క్రిష్ణ తదితరులున్నారు.

# పెద్దపల్లి నుంచి సిఎం కెసిఆర్ పోటీకి టి ఎంఆర్‌పిఎస్ స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 5 నెలలు గడువు మాత్రమే ఉండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లి నియోజక వర్గం నుంచి పోటీ చేస్తారనే వార్త కూడా వినిపిస్తున్నాయని, దీనికి టి ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ పూర్తిగా స్వాగతిస్తుందని జిల్లా నాయకులు యాసర్ల రాజ్‌కుమార్ (తిమోతి) అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అభివృద్ధిలో వెనుకబడి ఉందని, జిల్లాలో వ్యవసాయ రంగంతోపాటు సింగరేణి, ఎన్‌టిపిసి, సిమెంట్ కర్మాగారం, విద్యుత్ సంస్థలు లాంటి అనేక ఇండస్ట్రీలతో కలిసి ఉన్న జిల్లా ప్రాంతం అనేక రకాలుగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని, అలాగే రాష్ట్రానికి ఎక్కువ ఆదాయాన్ని చేకూరుస్తున్న జిల్లాలో పెద్దపల్లి జిల్లా కూడా ప్రధానమైందని, ఇప్పటికే గజ్వేల్ నుంచి పోటీ చేసిన కెసిఆర్ నియోజక వర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, దాని విధంగానే పెద్దపల్లి నుంచి పోటీ చేస్తే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉంటుందని అన్నారు.



అలాగే జిల్లాలో అత్యధిక జనాభా ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకు ఎక్కువ శాతం ఉన్న పెద్దపల్లి అని, దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.

తనను కులం పేరుతో దూషించి వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్ అన్నారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పని చేసిన సర్పంచ్ కురాకుల కోమలత హయాంతోనే గ్రామంలో శ్మశాన వాటిక, వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూమి ని అప్పటి తహ శీల్దార్ సర్వే చేయించి సర్పంచ్‌కు అప్ప జెప్పాడని తెలి పారు. ఆ భూమిలో ప్రభుత్వం మంజూరు చేసిన శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం నిర్మిస్తున్నామని, దీంతో ఆ భూమిని అక్రమంగా అప్పటికే సాగు చేస్తున్న అదేగ్రామానికి చెందిన అన్నం రాజమల్లు అనే వ్యక్తి అభివృద్ధి పనులకు అడ్డు వస్తున్నాడని, ఆదివారం ఉదయం శ్మశాన వాటిక వద్ద ఉన్న పల్లె ప్రకృతి వనంలో రాజమల్లు హద్దు బండలు తీసివేస్తుంటే



చూసిన గ్రామస్తులు తనకు సమాచారం ఇవ్వగా, తాను, ఉప సర్పంచ్ కలిసి అక్కడికి వెళ్లామని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని రాజమల్లుకు తాను సూచించగా, తనను కులం పేరుతో దూషించాడని, ఇష్టం వచ్చినట్లు నానా బూతులు తిట్టాడని సర్పంచ్ ఆరోపించారు. వెంటనే అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు ఉన్నారు.




# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమా**

చందుర్తి, ప్రభాతవార్త.



చాలీచాలని వేతనాలతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కరీంనగర్ మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమా అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు గత 18 రోజుల నుంచి నిరాహార దీక్ష చేపట్టగా, ఈ దీక్షలో ఆదివారం కార్మికులకు తుల ఉమా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పది లక్షల ప్రమాద బీమా చెల్లించాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. లేనిచో కార్మికుల దీక్షకు పూర్తి స్థాయి మద్దతు ప్రకటించి, రోడ్లపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు మల్లేశం, హన్మయ్య చారి, మధు, లచ్చి రెడ్డి, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు మామిడి నరేష్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత ఈ మొక్కల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన మొక్కలను ఇంటి ఆవరణలో నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగులో 11వ వేతన ఒప్పందం బుక్లెట్ రిలీజ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఐటియు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో 11వ వేతన ఒప్పందం బుక్లెట్‌ను తెలుగులో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందంలో పెరిగిన జీతాలు, పెన్షన్, గ్రాట్యూటీ, అలవెన్సులు ప్రతీ ఒక్క సింగరేణికార్మికునికి అర్థం అయ్యే రీతిలో ఈ బుక్లెట్‌ను రూపొందించడం జరిగిందని, ప్రతీ ఒక్క కార్మికునికి అందించేందుకు తాము ముందుకు వచ్చి, వారికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, డి.కొమురయ్య, ఆసరి మహేష్, జి.సాయిక్రిష్ణ, శశి, వీరాస్వామి తదితరులున్నారు.

# పాత పెన్షన్ సాధనే అంతిమ లక్ష్యం

**- టిఎస్ సిపిఎస్ఇయు**

**రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఆగస్టు 12న హైదరాబాద్‌లో చేపట్టే ఆఖరి మోఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంకు చేరుకోగా సిపిఎస్ ఉద్యోగులు భారీగా తరలివచ్చి రాష్ట్ర శాఖకు స్వాగతం పలికారు. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ర్యాలీ జిల్లా కేంద్రంలో గల బస్టాండ్‌లోని అంబేద్కర్ కూడలి నుంచి అయ్యప్ప గుడి, కమాన్, జెండా చౌరస్తా నుంచి ధర్నా చౌక్ వరకు జరిగింది. సభా వేదిక వద్దకు చేరుకోగానే రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా సిపిఎస్ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఖ్య నేడు రెండు లక్షలకు చేరిందని, వారందరూ ముక్త కంఠంతో సిపిఎస్ రదద్దు కోరుతున్నారని తెలిపారు. గతంలో టిఎస్ సిపిఎస్‌సి ఆధ్వర్యంలో శంఖారావం, జన జాతర, ఆయుత ధర్న దీక్ష వంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఫలితంగా సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ సౌకర్యం, ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. వాటిలో భాగంగా నేడు అబీ నహితో కబీ నహీ అంటూ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను గద్వాల జోగులాంబ అమ్మవారి సన్నిధి నుంచి ప్రారంభించామని, ఈ నెల 31 వరకు 33 జిల్లాల్లో సందర్శించి, యాదాద్రిలో ముగుస్తుందని తెలిపారు. గతంలో గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేసిన కెసిఆర్ ప్రభుత్వమే నేడు ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన ఈ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కక్షశాధికారి ఈ.నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల అజయ్, జిల్లా కోశాధికారి బొజ్జ విజయ్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు సదాశివ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహరం, సుధాకర్, దొంతుల కుమార్, రాష్ట్ర కార్యదర్శి కుల్ల రాజేందర్, ప్రచార కార్యదర్శి కట్టుకోజుల సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి విద్యా సాగర్, జినుకల వెంకటేష్, ఒల్లె శ్రీనివాస్, మెండే సంపత్ కుమార్, వేల్పుల సురేందర్, -పసుమతి, రాజమణి, మ్యాన పవన్, కూరాకుల శ్రీనివాస్, మల్లికార్జున్, పట్లోళ్ల అనిల్, రవీందర్, కర్రు సురేష్, మెరుగు సతీష్, సంతోష్, పి.కనకయ్య, రవీందర్, సాగుల వెంకన్న తదితరులున్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

**పిటిసి ప్రిన్సిపల్ సునీత**

**చంద్రమోహన్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రక్తదానానికి యువత ముందుకు రావాలని పిటిసి ప్రిన్సిపల్ సునీత చంద్రమోహన్ పిలుపునిచ్చారు.స్థానిక వావిలాలపల్లిలో గల ఫిట్ డాక్ జిమ్ సెంటర్లో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీత చంద్రమోహన్ మాట్లాడుతూ ఫిట్ డాక్ జిమ్ సెంటర్ నిర్వాహకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.ప్రతి ఒక్కరూ ఆపత్కాలంలో అత్యవసరం అయినవారికి రక్తదానం చేసి ఆదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రటరీ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని తెలిపారు.18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానానికి అర్హులని తెలిపారు.ఫిట్‌డాక్ జిమ్ డైరెక్టర్ అనుప్‌రావు మాట్లాడుతూ ఏర్పాటు జిమ్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన రెడ్‌క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ జిమ్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది జిమ్ సభ్యులు హాజరై రక్తదానం చేశారని తెలిపారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి



సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవరెడ్డి,ఫిట్ డాక్ జిమ్ చైర్మన్ బల్మూరి సంతోష్‌రావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి,మెడికల్ ఆఫీసర్ ఎంఎల్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓం అష్టోత్తర మోగా ఫీట్ ఆధ్వర్యంలో వరుణ యోగా

**-వర్షం సైతం లెక్కచేయకుండా యోగా చేసిన సభ్యులు**

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో ఓం అష్టోత్తర యోగ ఫీట్ ఆధ్వర్యంలో వరుణ యోగా చేశారు. గత మూడు రోజుల కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా రోజు లాగానే వర్షంలో ఉదయం 6 గంటలకు యోగా ప్రాణయమాలు చేసి, యోగతో లాభాలు, యోగ గొప్పతనాన్ని తెలియజేస్తూ సభ్యులందరు పలు యోగా ఆసనాలు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా ఫీట్ గురూజీ గుండ విజయ కుమార్, ఆర్య, యోగా ఫిట్ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్ తదితర యోగ సభ్యులందరు పాల్గొన్నారు.

# మాతృ హృదయం సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మాతృ హృదయం సంక్షేమ సంస్థ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని శ్రీదేవి స్వశక్తి అనాధ శరణాలయంలో ఉండే పిల్లల విద్యా అవసరాల నిమిత్తం 300 నోట్ పుస్తకాలు, పెన్స్, పెన్సిల్స్, 15 ఎగ్జామ్‌ప్యాడ్స్ ఇతర స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాతృ హృదయం సంక్షేమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముచ్చుకుర్తి రంజిత్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ సమయాన్ని మినహాయించి గత 6 సంవత్సరాలుగా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేయడం ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సేవా జ్యోతి నిర్వాహకుల నిస్వార్ధ సేవని కొనియాడారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఖాళీ సమయాల్లో ఇలా సేవ కార్యక్రమాలు సంస్థ ఆధ్వర్యంలో చేపడుతామని సేవా జ్యోతి అనాధ శరణలయం నిర్వాహకులు గజెల్లి శ్రీదేవి మల్లేశం దంపతుల సేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాతృ హృదయం సంస్థ కోశాధికారి ఎబూసి శ్రీనివాస్, సభ్యులు చిలుముల శ్రీకృష్ణదేవరాలు, తాజుద్దీన్ బాబా, వంశీ కృష్ణ, సదానందం, శ్రీకాంత్, విష్ణు, విగ్నేష్, బాలకృష్ణ, సేవాజ్యోతి ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## జన్మదినం సందర్బంగా సమ్మె కార్మికులకు అన్నదానం

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం తిరుపతి కూతురు వైష్ణవి జన్మదినం సందర్భంగా ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు అన్నదానం చేశారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లాకోర్ కమిటీ మెంబర్ లయన్ సామ ఎల్లారెడ్డి,సభ్యులు బోనగిరి సత్యనారాయణ,జైశెట్టి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ తిరిగి అప్పగించిన పోలీసులు

**-సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెర్చ్ చేసి మొబైల్ ఫోన్స్ అందిస్తాం**

**-చిగురుమామిడి ఎస్సై సామల రాజేష్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, రేకొండ గ్రామాలకు చెందిన కొంకట గౌతమ్, కృష్ణవేణిలకు చెందిన మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కు అందించగా, అట్టి సమాచారం ఆధారంగా సీఈఐఆర్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా సెర్చ్ చేసి అట్టి రెండు మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి ఆదివారం రోజున బాధితులకు ఇవ్వడం జరిగిందని ఎస్సై సామల రాజేష్ తెలిపారు. వీరు మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా సరే తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు అయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు ఇస్తే సీఈఐఆర్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్స్ ను ట్రేస్ అవుట్ చేసి పట్టుకొని బాధితులకు అందజేస్తామని ఎస్సై తెలుపుతున్నారు. తమ మొబైల్ ఫోన్ తిరిగి పోలీస్ శాఖ ద్వారా అందినందుకు గాను బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన ఆదివాసిలందరికీ ఆర్ఓఆర్ పట్టాలు మంజూరు చేయాలి

కడెం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసి 9 తెగలకు ఆర్ఓ ఆర్ పట్టాలు కొంతమందికిచ్చి ఏదో చేతులు దులుపుకోవడం కాకుండా అర్హులైన అందరూ ఆదివాసిలకు ఆర్ఓఆర్ పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర తుడుందెబ్బ ఉపాధ్యక్షులు ఆత్రం రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కడెంలో ఏర్పాటుచేసిన ఆదివాసిల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అలాగే ఆదివాసిలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. చదువుకున్న ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.

# అభివృద్ధి పథంలో సుద్దాల ముందడుగు

*గుండాల ప్రభాతవార్త:*

అభివృద్ధి పథంలో సుద్దాల గ్రామపంచాయతీ ముందు వరుసలో నిలుస్తుండడం అభినందనీయమని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గడమీది పాండరి అన్నారు. ఆదివారం ఆయనన సుద్దాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజల మౌలిక సమస్యలు తీర్చేందుకు గ్రామసర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్ బడక వెంకన్న, ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన నాయకులు గూడ మధుసూధన్‌గౌడ్, బిఆర్ఎస్ మండల కోశాధికారి కాసం నాగేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిర్యాల కుమార్, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి, యమగాని లక్ష్మి, బత్తినీ రాజు గౌడ్, జంపాల సోమన్న, దంతూరి భాస్కర్ గౌడ్, గూడ యాదయ్య గౌడ్, తానేష్



గౌడ్, బద్దుల నరసింహ, వట్టిపల్లి అంజయ్య, యమగాని కృష్ణయ్య, గూడ నరసింహ, బాలకృష్ణ, బత్తిని మల్లయ్య, రవి, కాసం శ్రీనివాస్, అర్చకులు వేప నరసింహామూర్తి, సరబోజు వెంకటేశ్వర చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీభూ వరహార మహాయజ్ఞం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి వారి దివ్య మంగళశాసనములతో డా.పీ.టీ.జీ.ఎస్ కిషోరస్వామి యాజ్ఞిక వారి ఆధ్వర్యంలో భూ, గృహ, నిర్మాణ, వ్యవసాయ అనుకూలత, పర్యావరణ పరిరక్షణలకై నిర్వహించ తలపెట్టిన అష్టోత్తర (108) కుండాత్మక విశ్వశాంతి శ్రీభూ వరాహ మహాయజ్ఞాన్ని ఆదివారం యాదగిరిగుట్టలో పాత గుట్టకు వెళ్ళు దారిలో జీ.వీ.ఆర్.ఆర్.ఇన్‌ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ వారి జీఎంఆర్ బృందావనం సముదాయంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంను సైతం లెక్కచేయకుండా ఏక కుండాత్మక యజ్ఞం శ్రీమాన్ విష్ణువర్ధన్‌రెడ్డి సమన్వమంతో జరిపించి అదే సమయంలో నిర్ణయించిన 108 కుండాల ఋత్వికులు వారి వారి స్వస్థలంలలో జరిపించు



విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిదంగా మరలా నిర్ణయించిన ఆగష్టు 13వ తేదీన 108 కుండములచే నిర్ణయించిన స్థలంలోనే తిరికి శ్రీ భూ వరాహ మహాయజ్ఞం జరిపించుటకు నిర్ణయించినట్లు తెలియజేశారు.

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనను నిరసిస్తూ దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలు తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రేణుక, పోచవ్వ, దేవ లావణ్య, సరళ, నర్స వ్వ, కముటం లక్ష్మి, తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఇంజ నరేష్

*రాజాపేట, ప్రభాతవార్త :*

తెలంగాణ టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం రాజాపేట మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు రాజాపేట మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అద్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, ఎర్రోళ్ల బాబు, చల్లూరి పోచయ్య, కటకం గణేష్‌నేత, బల్ల మహేష్‌నేత, ఎం.డీ.ముగ్ధుం, నెమలి మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో పద్మశాలి ఆత్మగౌరవ సభ

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో



గల పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ఆత్మగౌరవ సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఆత్మగౌరవ సభ కన్వీనర్ బస్వాపురం లక్ష్మీనర్స య్య మాట్లాడుతూ రాజకీయాల్లో పద్మశాలీలు రాణించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలిలు వెనుకబడ్డారని, అన్ని రంగాల్లో పద్మశాలీలు రాణించాలన్నారు. అనంతరం కోరుట్లలో ఈ నెల 13న జరిగే పద్మశాలి యుద్ధభేరీ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఇట్టి సభలో పద్మశాలిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు తాటికొండ రాజయ్య, పట్టణ అధ్యక్షుడు అవధూత రజనీకాంత్, రాపెల్లి శ్రీధర్, దాసరి దేవేందర్, కొలిపాక నర్స య ,య గూడూరి మధు, కట్టెకోల రాంప్రసాద్, వేముల శ్రీనివాస్, అంబటి గంటాద్రి, నడిగట్ల భిక్షపతి, బోగ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్ళి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఆదివారం మండల ప్రజా పరిషత్ అద్యక్షురాలు గోపగోని బాలమణి యాదగిరిగౌడ్ స్వయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్ళి అందజేశారు. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరు అయ్యాయని ఎంపీపీ తెలిపారు. జక్కుల నర్సింహులు రూ.60వేలు, బాల్ద బుచ్చమ్మకు రూ.15వేలు విలువ గల చెక్కులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ మార్ల నాగరాజు, ఎం.డీ.అబీద్, బాల్ద నర్స య్య లబ్ధిదారులకు అందజేశారు.

# వేములవాడ వార్త

## శభాష్ పోలీస్...

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



శనివారం నుండి కనబడకుండా పోయిన తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామానికి చెందిన చిన్న పిల్లవాడు అతని అమ్మమ్మను అంకుశాపూర్ రోడ్డు సమీపంలోని సంతోషీమాత టెంపుల్ పరిసర ప్రాంతంలో ఇద్దరిని ఆదివారం బ్లూ కోల్ట్ పోలీసులు, స్థానికులు కనిపెట్టారు. వీరిద్దరిని వెతకడంలో ఎంతో కృషిచేసిన బ్లూ కోల్ట్ పోలీసులు కార్తీక్, ఫారుక్‌లను గ్రామస్తులు పలువురు అభినందించారు.

## అమ్మ జ్ఞాపకార్ధం...

**- వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన సిరిగిరి కౌసల్య అంగన్వాడీ టీచర్‌గా సుధీర్ఘ కాలంగా పనిచేసి గత సంవత్సరం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా ఆదివారం రోజున ఆమె మొదటి వర్ధంతి సందర్భంగా తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యాన్ని ఆమె కుటుంబ సభ్యులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె ముగ్గురు కుమారులు వేములవాడ 10వ వార్డు కౌన్సిలర్ సిరిగిరి రామచందర్, సిరిగిరి శ్యామ్‌కుమార్, ప్రేమ్ కుమార్, సిరిగిరి అనిల్ కుమార్, సిరిగిరి రమేష్, సిరిగిరి స్వేజన్, సిరిగిరి సృజన్, పిట్టల విజయ్, బోలుమల్ల శివ, పెరుమాండ్ల ప్రవీణ్, కొంపెల్లి రాజేందర్, సిరిసిల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సారు సేవలు మరువలేనివి...

**- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి బదిలీపై వెళ్తుండగా మండల సర్పంచులు, నాయకులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి, బొకే అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్ఐ చేసిన సేవలను ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

*-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్*

*మిర్యాలగూడ క్రైం, జూలై 23 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో జిఓ 58,59 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ, 9వ వార్డు ప్రకాష్‌నగర్‌కాలనీల్లో దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో 1368 దరఖాస్తులు అందాయని,వాటి పరిశీలన కోసం ఐదుగురు తహశీల్దార్ బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. విచారణ అనంతరం ప్రభుత్వం నిర్ధరిత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ



చెన్నయ్య, తహశీల్దార్లు అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, 9వ వార్డు ఇంచార్జి ఐల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్ధికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూత

*హాలియా, ప్రభాతవార్త. జూలై 23:*

అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేయూతనందిస్తున్నారు. ఈసందర్భంగా అదివారం అనుముల మండలంలోని 14వ మైలు , పాలెం, చింతగూడెం, రామడుగు, యాచారం, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాధపురం గ్రామాల్లోని 37 మంది నిరుపేద కుటుంబాలకు 5వేల రూపాయల చొప్పున అర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, గిరిజనులకు వికలాంగులకు, అనాధులకు వృద్దులకు, అసరగా ఉండేందుకు ఈసేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనుముదిరాజ్, రాములు, వెంకట్‌రాంరెడ్డి, రాములుగౌడ్, గుండెబోయిన వెంకన్న, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, పమ్మి జనార్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేష్, పగిళ్ల వెంకన్న, బుర్రి రాంరెడ్డి, అజాంద్‌ఖాన్, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనునాయక్,



సుదర్శన్‌రెడ్డి, శ్యామ్, రామకృష్ణారెడ్డి, తేరా అచల్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, శివానందరెడ్డి, కోటేష్, రమేష్, చారి, లింగస్వామి, శ్రీనాధ్, ముస్తాఫా, వెంకన్న, గంగయ్య, కీరం, సైదాచారి, ఫౌండేషన్ సభ్యులు రాయనబోయిన చిరంజీవి, గోగుల మహేష్, బైరం రవి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి:కొండేటి వెంకట్

*మిర్యాలగూడ రూరల్, జూలై 23 ప్రభాతవార్త*



మణిపూర్‌లో గిరిజన మహిళల పట్ల అమానుషానికి పాల్పడ్డ నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ డిమాండ్ చేశారు. అదివారం సంఘం ప్రతినిధులతో కలిసి అబేద్కర్ విగ్రహానికి వినతిపత్రమిచ్చి నిరసన తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పాలకులు కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఅర్‌పిఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు దైద సత్యం, షెడ్యూల్ కులాల సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల సూర్యనారాయణ, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉబ్బపల్లి కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, పోరా రామకృష్ణ(అర్‌కె), అంజయ్య, సురేందర్, మంద శ్రీనివాస్, కొండేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతోనే అరోగ్యం

*మిర్యాలగూడ క్రైం, జూలై 23 ప్రభాతవార్త*



పరిసరాల పరిశుభ్రతతోనే అరోగ్యమని మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు అన్నారు. అదివారం పట్టణంలోని రవీంద్రనగర్‌కాలనీ గ్రీన్‌సిటి వెంచర్‌లో స్థానికుతో కలిసి శ్రమదానం చేశారు. ఇండ్ల మధ్య నిల్వ చేరిన వర్షపు నీరు, కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దేవోజి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు ప్రధాని బాధ్యత వహించాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మణిపూర్‌లో కృత్రిమ ఘర్షణలు చేలరేగి ఆరని మంటలలో కాలుతుంటే ఏమి పట్టనట్లు నీరో చక్రవర్తి లాగా మోడీ వ్యవహరిస్తూ మనుషుల మధ్య మతాల మధ్య చిచ్చు రాజేసి దేశాన్ని అస్థిరతకు గురి చేసి కేంద్రప్రభుత్వం మత రాజకీయంతో పబ్బం గడుపుతుందని ఆరోపించారు. సున్నిత అంశం అయిన యూనిఫాం సివిల్‌కోడ్ బలవంతంగా అమలు చేయాలని భావిస్తున్న ఈ సందర్భంలో ఈ అల్లర్లు లేవడం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, చిన్న రాష్ట్రం అయినా మణిపూర్‌లోనే అరికట్టలేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చెలరేగితే నీ అసమర్ధ కేంద్ర ప్రభుత్వం ఆపుతుందా ..? అల్లర్లు సృష్టించాలి మైనార్టీలను బూచిగా చూపించాలి .. ఓట్లు దండుకోవాలని మోడీ భావిస్తున్నారని ఆరోపించారు. ఈ రాజకీయ అనాగరికతతో ఇదే విధంగా చూస్తూ పోతే దేశం ప్రమాదంలో నెట్టి వేయబడుతుందని, కాబట్టి రాజకీయం ఓట్లు పక్కన పెట్టి మణీపూర్‌లో శాంతిభద్రతలు కాపాడాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివదేహానికి నివాళులర్పించిన బీర్ల అయిలయ్య

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



ఆత్మకూరు మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్ల మల్లారెడ్డి ఆదివారం మరణించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయ్యిలయ్య పుల్ల మల్లారెడ్డి పార్థివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. పుల్ల మల్లారెడ్డి కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు

## మణిపూర్ ఘటనపై క్రైస్తవుల శాంతి ర్యాలీ

*హాలియా, ప్రభాతవార్త. జూలై 23:*



మణిపూర్‌లో జరిగిన ఘటనకు నిరసనగా నాగార్జునసాగర్ ఫాస్టర్స్ ఫెలోషిప్, జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో హాలియాలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నంద్యాల ఎలీషారావు మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం జరిపిన మానవ మృగాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ పెదమాము దేవిడ్‌రాజు, సర్పంచ్‌ల ఫరొం అధ్యక్షులు పోలే డేవిడ్, రమేష్, రవికుమార్, డేవిడ్‌నాయక్, కందుల సామేలు, సూర్యనారాయణ, ఏసుచరణ్, రాజ్‌పాల్, జాన్‌మార్క్, జోసఫ్, సురేష్, మనోహర్, దైవజినులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 23:*



రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్క రక్తపు బొట్టు ఒక జీవితాన్ని కాపాడుతుందని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. చంద్రశేఖర్ అజాద్ 117వ జయంతి సందర్భంగా అయన స్పూర్తితో అదివారం దాతృత ఫౌండేషన్ అధ్వర్యంలో తల్సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని జరపాలన్నారు. అదే విధంగా దాతృత ఫౌండేషన్ సభ్యులు కాంసాని వెంకట్‌రెడ్డి, పోలేపల్లి పునీత్, అనుముల అనిల్, టీం సభ్యులను వారు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమానికి వచ్చిన యువతకు ఫౌండేషన్ నల్లగొండ ఇన్‌చార్జ్ కాంసాని శంకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, అన్ని గ్రామాల యువకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం,23జులై,ప్రభాతవార్త:*

రాగడప గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ బొల్లం వెంకటేశ్వర్లు మాతృమూర్తి బొల్లం లింగమ్మ ,నీలాయిగూడెం గ్రామానికి చెందిన జమ్మిశెట్టి సబ్బమ్మలు ఆదివారం మృతి చెందడంతో వారి కుటుంబాలను బ్లాక్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్ ,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.వారి వెంట పార్టీ జిల్లా సంయుక్త క్యాదర్శి ఆలంపల్లి జానయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి,తదితరులు ఉన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి ధరఖాస్తు స్వీకరణ

*త్రిపురారం,23జులై,ప్రభాతవార్త:*

గ్రామీణ ఉపాధిహామి పథకం ,హార్టీకల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వంప్రోత్స హకాలను అందిస్తుందని త్రిపురారం ఎంపిడివో అలివేలు మంగమ్మ తెలిపారు. ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి డ్రిప్ సౌకర్యంతో పాటు నగదు ప్రోత్స హకాలు అందిస్తుందన్నారు. 5ఎకరాలలోపు అనువైన భూమిని కలిగి, ఉపాధిహామి జాబ్ కార్డు ఉన్నఎస్సీ ,ఎస్టీ,చిన్న,సన్నకారు రైతులు అర్హులని పేర్కొన్నారు.దానికి సంబందించిన మొక్కలు మామిడి,నిమ్మ,దానిమ్మ, బత్తాయి, జిడిమామిడి,మునగ,ఆపిల్,బెర్,డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి ,పండ్ల తోటల పెంపకానికి రాయితీ పొందడానికి ఈ నెల 31వరకు ధరకాస్తు చేసుకోవాలని అన్నారు. ఆసక్తి గల రైతులు తమ సమీపంలో ఉన్న సంబందిత పంచాయితీ సెక్రటరీ, ఏపివో, టెక్నికల్ అసిస్టెంట్, ఈసి,ఫీల్డ్ అసిస్టెంట్ అదేవిదంగా ఏఈవో ,ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి, ఏవో, ఏఈఓ ఎంపిడివో ఎంపివోలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

## -సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

*భువనగిరి, ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికులను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 18 రోజులు చేరుకున్న సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ .. భువనగిరి మండలం కునూరులో గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు నేటికి రూ.3వేలు మాత్రమే ఇస్తే కుటుంబం ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అనేక గ్రామాలలో వస్తున్న వేతనాలను పంచుకోమని చెప్పున్నారని ఇది సరైందని కాదని అన్నారు. కనీసం పండుగ సెలవులు, ఆదివారం సెలవుల కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. పారిశుధ్య సమస్యతో వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యానికి



గురయ్యేప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రెడ్డబోయిన ఐలయ్య, నాయకులు స్వామి, మచ్చగిరి, అనిత, బుజ్జమ్మ, అంజమ్మ, కొటేష్, భిక్షపతి, శ్రీనివాస్, రామచంద్రం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి

## -డీసీసీ అధ్యక్షులు కుంభం

*వలిగొండ, ప్రభాతవార్త :*

18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా శిబిరానికి ఆయన చేరుకుని మాట్లాడారు. నేటి రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ ముఖ్యమని, యువతకు లైసెన్స్ అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత లైసెన్స్ పొందేందుకు వెసలు బాటు కల్పించినానని, అందురు సద్వినియోగం చేసుకుని లైసెన్స్, ఎల్మెట్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, రాచమల్ల తిరుపతి, పాలకూర వెంకటేశం, ఎమ్మె మల్లేశం, మైసొల్ల ప్రవీన్, పల్లెర్ల రాజు, మారగోని నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం డైరెక్టర్ ప్రాసిక్యూషన్ ఆఫ్ తెలంగాణ వై.జయంతి, తెలంగాణ ఐజీ తరుణ్‌జోషి ఐపీఎస్‌లు కుటుంబసమేతంగా విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం వలికారు. దర్శనానంతరం దేవస్థాన అదికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేశారు.



# వట్టిపల్లి ఆధ్వర్యంలో బిజేపిలోకి చేరికలు

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బసంతపురం గ్రామంలో పలువురు ఆదివారం బిజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్కూరి వెంకటేష్, భీమగాని భిక్షపతి, గొల్లపల్లి స్వామిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మెండు మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి నారెడ్డి చంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భీమగాని శివగౌడ్, ముఖ్యకార్యకర్త గొల్లపల్లి వెంకటేష్‌గౌడ్, జంగిటి నరేష్, పిల్లిట్ల భరత్, జంగిటి నర్సయ్య, తప్పటి సాయి, వడ్లకొండ రాజు, మెండు తిరుపతిరెడ్డి, ములకలపల్లి నర్సింహులు, మహిళలు జంగిటి అండమ్మ, స్వర్ణ, పిల్లిట్ల లలిత, నవనీత, సులోచన, బండ కింది స్వరూప, జంగిటి లక్ష్మీ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బుల్లెట్ మాధురిచంద్ర

## -రూ.1లక్ష సేకరించి బాధిత కుటుంబానికి అందజేసిన బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

*రాజాపేట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా బిజేపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి రూ.1లక్ష విరాళాన్ని సేకరించి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే దేవరకొండ గాందీనగర్‌కి చెందిన కృష్ణమురారి గత మూడు సంవత్సరాలుగా హైద్రాబాద్‌లోని ఫీర్జాధిగూడలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగించే వారు. అయితే గత 5 రోజుల క్రితం తన చిన్న కూతురు ప్రమాదవశాత్తు రెండవ అంతస్తుపై నుండి పడిపోవడంతో తలకు తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలోకి వెళ్ళి పరిస్థితి విషమంగా ఉండడంతో విషయం తెలుసుకుని చలించిపోయిన బిజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి చంద్ర ఎలాగైనా పాపని కాపాడాలనుకుంది. జరిగిన విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అనేక మంది తనను నమ్మి పెద్ద ఎత్తున స్పందించడంతో రెండు రోజులలో పాపకు రూ.1లక్షల ఆర్థిక సహాయాన్ని పాప తండ్రికి అందజేసింది. ఏ బంధం లేని తాను అంత పెద్ద మొత్తాన్ని తండ్రికి



అందిస్తుంటే పాప తల్లిదండ్రులు కన్నీటి పర్యాంత మయ్యారు. ఈ సందర్భ ంగా మాధురి మాట్లాడుతూ .. తన మీద నమ్మకంతో సహాయం చేసిన తన పూర్వ విద్యార్థిని, విద్యార్థులకు, బంధువులకు, మిత్రులకు, సోషల్ మీడియా ద్వారా స్పందించిన వివిధ రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. తను చెప్పిన చదువు కేవలం కళాశాల గోడలకే పరిమితం కాలేదని, చదువుతో పాటు సంస్కారం నేర్పుకున్న తన విద్యార్థులకు మాధురి చంద్ర ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కానీ ఆర్థిక సహాయం చేసిన అందరూ రికవరీ అయ్యి క్షేమంగా ఇంటికి తిరిగొస్తుందని అనుకున్నారు కానీ .. అంతిమయాత్రకు ఉపయోగపడతాయని అనుకోలేదని మాధురి చంద్ర కన్నీరుపెట్టుకున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూలై 23 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్త కొత్తగూడెంలో వ్యక్తి హత్య

*ఆత్మకూర్ఎస్, జూలై 23, ప్రభాతవార్త:*

మక్త కొత్తగూడెం గ్రామానికి చెందిన తిప్పర్తి వెంకన్న తండ్రి వెంకటయ్య, తిప్పర్తి నాగయ్య తండ్రి వెంకటయ్యలు ఇద్దరు అన్నతమ్ముల్లు, ఇద్దరి మధ్య ఒక ఎకరం భూమి గురించి ఈ నెల రెండవ తేదీన సాయంత్రం 7 గంటలకు గొడవ జరుగగా ఇట్టి గొడవలో అన్న వెంకన్నను తమ్ముడు నాగయ్య తమ్ముని బార్య నగమ్మలు కలసి గొడ్డలితో వెంకన్న మెడమీద నరుకగా బలమైన గాయం కాగా చికిత్స నిమిత్తం మొదటగా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తరువాత ఖమ్మం స్పర్శ హాస్పిటల్‌కు తీసుకెళ్లి మెరుగైన వైద్యం గురించి గాంధీ హాస్పిటల్‌కి తరలించగా ఎటువంటి పురోగతి లేకపోవడంతో తిరిగి నిన్న అనగా 22/07/ 2023 న సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకురాగా నిన్న రాత్రి చనిపోయినాడని మృతుని పెద్ద కుమారుడు ఏడుకొండలు ఆదివారం మధ్యాహ్నం పిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. మృతునికి ఇద్దరు కుమారులు, మృతుడు వ్యవసాయ కూలి, మృతుని వయస్సు 54 సంవత్సరాలు.

# బొల్లు హర్షిత్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

## - రూ.10వేలు ఆర్థిక సహాయం

*మునుగోడు జూలై 23 ప్రభాతవార్త*



మండలపరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన బొల్లు హర్షిత్ గతవారం రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసిన మునగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి కుటుంబానిక పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆదివారం మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార క్రమంలో మండలపార్టీ ఉపాధ్యక్షులు గుర్రం అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు, మాజీ ఎంపిటిసి గుర్రం యాదయ్య, కోఆప్షన్ కృష్ణయ్య, వార్డుసభ్యులు రెడ్డిమల్ల రాంశంకర్, ఉడుత శ్రీశైలం, చినయాదయ య, రాజు, సైదులు, బొల్లు శ్రీను, మాదుగుల వెంకన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ 80 లక్ష్యం దిశగా అడుగులు

- రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో పెరుగుతున్న ప్రసవాలు
- 71 శాతంకు చేరుకున్న సంస్థాగత ప్రసవాలు
- పలిస్తున్న మంత్రి కెటిఆర్ మార్గదర్శనం
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ
- మెడికల్ ఆఫీసర్‌లకు కలెక్టర్ అభినందన





**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లా, ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల సంఖ్యను 80 శాతంకు పైగా పెంచాలన్న లక్ష్యంతో మిషన్ 80 అనే నినాదంతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. సాదారణ ప్రసవాల సంఖ్యను జిల్లాలో పెంచాలనే లక్ష్యంతో మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో అధికారులు, వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీతో పాటు సాదారణ ప్రసవాలను ప్రొత్సహించడం ద్వారా పేదలపై ఆర్థిక బారాన్ని తగ్గించడం...అనారోగ్యం బారిన పడకుండ చూడడం ఈ మిషన్ 80 ప్రధాన ఉద్దేశం. ఈ లక్ష్య సాదన కోసం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. హైరిస్క్ కేసులు తప్ప మిగతా కేసులను మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అసవరమైన సదుపాయాలు పెంచడంతోపాటు వైద్యులను ఆ దిశగా ప్రొత్సహిస్తున్నారు. మరోవైపు ఎఎన్ఎంలు, ఆశాలు గర్భిణీలకు ఎఎన్‌సి చెకప్‌లు చేపించేలా మానిటరింగ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. సాదారణ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు వివరిస్తూ సుఖ ప్రసవానికి అవసరమైన వ్యాయమాలను కూడ దగ్గరుండి చేపిస్తున్నారు. ప్రభుత్వం అందించే కెసిఆర్ కిట్ గురించి తెలియజేస్తున్నారు. జిల్లా ఆసుపత్రితో పాటు వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మాతృ సేవా కార్యక్రమాన్ని అమలు చేస్తూ గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ అన్ని సేవలను అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్ క్వాస్ సర్టిఫికేట్ వచ్చేలా కృషి చేస్తూ ఆసుపత్రుల బలోపేతం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గత సంవత్సరం సంస్థాగత ప్రసవాలు సగటు కేవలం 50 శాతం లోపే ఉండగా ప్రస్తుత సంవత్సరం పిబ్రవరి నెలలో 54 శాతం, జూన్ నెలలలో 63 శాతంకు పెరిగింది. ప్రస్తుత నెలలో ఇప్పటి వరకు 71 శాతంకు చేరుకుంది.

**మెడికల్ ఆపీసర్లకు కలెక్టర్ అభినందన....** ఆదివారం ముస్తాబాద్ మండలంలోని పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎల్లారెడ్డిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఒక్కొక్కరు చొప్పును రెండు సాదారణ ప్రసవాలు జరిగాయి. సాదారణ ప్రసవాలు జరిగేందుకు కృషి చేసిన వైద్యాదికారులు ఎల్లారెడ్డిపేట డాక్టర్ స్రవంతి, పోత్గల్ డాక్టర్ గీతాంజలి, వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు నేడు కలెక్టరేట్ ఎదుట మహాధర్నాకు తరలిరండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదట తలపెట్టిన మహాధర్నాకు నిరుపేద ప్రజలందరూ తరలిరావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇల్లు లేని పేదలకు, అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో 9 ఏళ్లుగా నిరుపేదలంతా డబుల్ బెడ్ రూమ్ ఇల్లుల కోసం నిరీక్షిస్తున్నారన్నారు. అందుకే అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు తక్షణం పంపిణీ చేయాలని నిర్వహిస్తున్న మహాధర్నకు జిల్లాఓని నిరుపేదలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంఒలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు, కొరటాల శివ రామకృష్ణ, మేకల ప్రభాకర్ యాదవ్, రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, బాస సత్యనారాయణ, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకునే వారిలో ముందుండేది అర్చకులే

- వేద పండితుల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నది సిఎం కేసీఆరే... ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకునే వారిలో వేదపండితులు, అర్చకులు ముందు వరుసలో ఉంటారని, వేద పండితులకు ఎనలేని కృషి చేస్తున్న వ్యక్తి కేసిఆరేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో వివిధ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో బ్రాహ్మణ శంఖరావం కార్యక్రమం శంఖం పూరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు హజరైయ్యారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే బ్రాహ్మణులు, అర్చకులు బీద స్థితిలోనే ఉన్నారని, కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, వీరందరి క్షేమం దృష్టిలో పెట్టుకుని వారిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సహజంగా భక్తుడైన సిఎం కేసిఆర్ రాష్ట్రంలో ఉన్న 6420 దేవాలయాల్లో పనిచేసే వేద పండితులైన పూజరులకు నెలకు పదివేల రూపాయలు వేతనం అందిస్తున్నారని అన్నారు. దూప, దీప, నైవేధ్యం పథకంలో భాగంగా పలు దేవాలయాల అభివృద్ధికి నోచుకుంటున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో 35వేల దేవాలయాలు ఉంటే కేవలం మూడు వేల దేవాలయాలకు చెందిన అర్చకులకు నెలకు 2500 ఇచ్చారని అన్నారు. 2017లో బ్రాహ్మణ పరిషత్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, కార్పస్ ఫండ్ ద్వారా పదివేల బ్రాహ్మణ కుటుంబాలకు లబ్ది చేకురుతుందని అన్నారు. కోకాపేటలో విలువైన భూమిని బ్రాహ్మణ సంక్షేమ భవనానికి కేటాయిండం మన రాష్ట్రానికే గర్వకారణమని, బ్రాహ్మణులందరూ ఆత్మగౌరవంతో బతకడానికి సిఎం కేసిఆర్ ఈ పనిని చేసినట్లు ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, రాష్ట్ర అర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేం ద్రలు మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా సమాజంలో ఉన్న అర్చకులకు మేలు చేసే చర్యలు చేపట్టింది కాంగ్రెస్ పార్టీయేనని, అర్చకులకు 2500 వేతనం ఇచ్చింది కాం గ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేసారు. అర్చకులు లోకకళ్యాణం కోసం పనిచేస్తారని, దేవాలయ భూములు రాష్ట్రంలో కొంత మంది వ్యక్తుల చర్యల మూలంగా అన్యా క్రాంతం అవుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న అర్చకుల జీవితాలు దుర్భరంగా మారాయని దూప, దీప, నైవేధ్యం పథకంలో భాగంగా అర్చకులు పదివేల రూపాయల వేతనం పొందుతున్నప్పటికి రాజకీయాల కారణంగా అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి అర్చకులకు సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర అర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ అన్నారు. 121వ జివో వల్ల అర్చకులు ఇబ్బంది పడుతున్నారని దీనిని రద్దు చేయాలని ఆయన కోరారు. జనాభా ప్రాతిపదికన రాబోయే ఎన్నికల్ల అన్ని రాజకీయ పార్టీలలో 10 అసెంబ్లీ సీట్లు, నామినేటెడ్ పదువులు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, బ్రాహ్మణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు విశ్వదాసు గోపాలరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్, మహిళ నాయకురాలు జ్యోత్స్న, శ్రీధరాచార్యులు, నందకిషోరాచార్యులు, పివి మదన్మోహన్‌రావులతో పాటు వందలాది మంది అర్చకులు పాల్గొన్నారు.

# వేములవాడలో విటిడిఎ కార్యాలయం

- మంత్రి కేటిఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు



**వేములవాడ, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు వేములవాడ దేవాలయ మరియు ప్రాంతాభివృద్ధి సంస్థ (విటిడిఎ) కార్యాలయం హైదరాబాద్‌లో ఉండగా వేములవాడ పట్టణానికి తరలించడానికి మంత్రి కేటిఆర్ అనుమతులు ఇచ్చారు. మెమో నెంబర్ 536 పిఎల్.2/2023 ద్వారా పరిపాలన అనుమతులు జారీ చేశారు. దీంతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు స్థానికంగా పర్యవేక్షణ, ప్రణాళిక, అమలు జరగనుంది. విటిడిఎ కార్యాలయం వేములవాడలో ఏర్పాటు చేసేందుకు సహకరించిన మంత్రి కేటిఆర్‌కు ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలని మంత్రి గంగులకు వినతి

- సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



**కరీంనగర్ ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు ప్రభుత్వ ఉద్యోగానికి నోటిఫికేషన్ విడుదలై ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు 2003 పాత పెన్షన్ పోరాట సాధక సమితి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని తమకు న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాలని కోరారు. మంత్రి గంగుల స్పందిస్తూ ఈ విషయాన్ని క్యాబినెట్ సమావేశంలోనూ, అలాగే ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల రాజేందర్‌రెడ్డి, రామ్‌కిరణ్, వీరేందర్‌రెడ్డి, ముకుంద రెడ్డి, జైపాల్‌రెడ్డి, మాధ వారెడ్డి, విష్ణు ప్రసాద్‌రావు, నరేష్, భవాని, స్వప్న, గాయత్రి పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జివి.శ్యాంప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా జివి.శ్యాంప్రసాద్ లాల్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జివి.శ్యాంప్రసాద్ లాల్ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులున్నారు.

# మాజీ ఎంపి పొన్నంకు మద్దతుగా హైదరాబాద్ కు తరలివెళ్ళిన నేతలు



**వీణవంక, ప్రభాత వార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో కరీంనగర్ మాజీ పొన్నం ప్రభాకర్ కు ఇటీవల జరిగిన కమీటీలో సముచిత స్దానం కల్పించాలని కోరుతూ ఆదివారం వీణవంక మండలం నుండి మండల నేత సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నేతలు జున్నుతుల మధుకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, పైడి కుమార్, కొండాల్ రెడ్డితో పాటు సుమారు 20 మంది తరలివెళ్ళారు.